


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 02-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 228 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఆదాయవర్గాలు అన్వేషిస్తూనే

# దశలవారీ మద్యపాన నిషేధం



అమరావతి: రాష్ట్రం అప్పుల్లో ఉన్న నేపథ్యంలో ఆదాయ మార్గాలను అన్వేషించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారులను సూచించారు. ఆర్థిక,

- మద్యపానాన్ని నిరుత్సాహపరిచేలా కార్యాచరణ
- ఆర్థిక, రెవెన్యూ శాఖలపై సమీక్ష
- ఆర్థిక క్రమశిక్షణ విషయంలో రాజీపడొద్దు
- 8న మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

రెవెన్యూ శాఖలపై తాడేపల్లిలోని తన నివాసంలో సమీక్షించిన ఆయన.. రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో దశలవారీగా మద్యపాన నిషేధం అమలుకు చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. దీనికి ఎలాంటి కార్యాచరణ చేపట్టాలో అన్వేషించాలని అధికారుల్ని సూచించారు. మద్యపానాన్ని నిరుత్సాహపరిచేలా కార్యాచరణ ఉండాలని చెప్పారు. గొలుసు దుకాణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో రాజీపడొద్దని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్రం ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లాల్సిన అగత్యం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. తరువాయి 2లో..

## ఈనెల 9న ఏపీకి ప్రధాని మోదీ



దిల్లీ: ప్రధానిగా రెండో సారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్రమోదీ తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. ఈనెల 9న సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటారని ఏపీ భాజపా అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. భాజపా శ్రేణులు ప్రధానికి ఘనస్వాగతం పలకాలని కన్నా విజ్ఞప్తి చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## బాధ్యతలు చేపట్టిన రాజ్‌నాథ్. అమిత్ షా

### అమరవీరులకు ముందుగా నివాళి





దిల్లీ: కేంద్ర హోం మంత్రిగా అమిత్ షా బాధ్యతలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం 12గంటలకు నార్త్ బ్లాక్‌లోని కేంద్ర హోంశాఖ కార్యాలయానికి చేరుకుని మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు రాజ్‌నాథ్‌సింగ్ నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గత ప్రభుత్వంలో రాజ్‌నాథ్‌సింగ్ హోంమంత్రిగా పనిచేసి విషయం తెలిసిందే. అమిత్ షాతో పాటు హోంశాఖ తరువాయి 2లో..

## గవర్నర్‌తో జగన్, కేసీఆర్ కీలక భేటీ



హైదరాబాద్: గవర్నర్‌తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్, కేసీఆర్ భేటీ అయ్యారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళ్లిన జగన్ నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకోగా.. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా అక్కడికి చేరుకొని గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఇరు తరువాయి 2లో..

## జూన్ రెండో వారంలో రుతు పవనాలు

హైదరాబాద్ : గత వారం రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రోహిణీ కార్తెలో రోళ్లు పగిలేలా ఎండలు కాస్తాయన్న నానుడిని నిజం చేసేలా ఎండలు అధికంగా ఉన్నాయి. ఎండల తీవ్రతకి కారణాలు, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు ఏ మేరకు నమోదయ్యే అవకాశం ఉందో తెలుసుకునేందుకు వాతావరణ శాఖాధికారి రాజారావు పేర్కొన్నారు. జూన్ రెండో వారంలో తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతు పవనాలు ప్రవేశించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కదలికల ప్రకారం జూన్ 6న కేరళ తీరాన్ని రుతు పవనాలు తాకుతాయని వివరించారు. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

## నవయువ వైతాళికుడు కందుకూరి

### ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు



విశాఖపట్నం: సామాజిక దురాచారాలను సరళమైన రచనలు, కవితలు, సాహిత్యం ద్వారా ఎండగట్టి వాటి నిర్మూలనకు మరియు సామాజిక సమతుల్యతను సాధించేందుకు జీవితాంతం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, నవయుగ వైతాళికుడు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు అని భారత ఉప రాష్ట్ర పతి ఎం.వెంకయ్యనాయుడు కొనియాడారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా శనివారం డా.వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు శత వర్ధంతి సమాపనోత్సవ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగాపాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు అని ప్రసంగించారు. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు శారీరకంగా బలహీనులుగా కనిపించినప్పటికీ మానశికంగా ఎంతో మహోన్నత వ్యక్తన్నారు. తన సాహితీ భావ జాలం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తెచ్చేందుకు కృషి చేశారన్నారు. సమాజంలో నెలకొన్న అవినీతి, ఆర్థిక అసమానతలు, బాల్యవివాహాలు, మహిళపై తరువాయి 4లో..

### ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా

## విజయకుమార్‌రెడ్డి నియామకం

అమరావతి: ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా నియమిస్తూ విజయకుమార్‌రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ వెంకటేశ్వర్‌ను బదిలీ కానున్నారు. ప్రస్తుతం విజయ్‌కుమార్‌రెడ్డి కేంద్ర సర్వీసులో ఉన్నారు. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి తరువాయి 2లో..







## సేవాభావంతో పనిచేస్తాం

- శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తా
- రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తా
- ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ డీజీపీగా గౌతమ్ సవాంగ్ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఆయన కుటుంబ సమేతంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టారు. తరువాయి 2లో..



# నగరానికి గత వైభవం : జిల్లా కలెక్టర్



విజయనగరం: జిల్లా త్వరలో విద్యల నగరంగా పేరు సంపాదించుకుంటుందని, దానికి తార్కాణంగా ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో జిల్లా యంత్రాంగం కృషి వల్ల 98 శాతం ఉత్తీరణత సాధించామని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. శనివారం స్థానిక ఒక ప్రేవేటు హొటల్‌లో జిల్లా అవతరణ దినోత్సవ సందర్భంగా స్పార్క్ సొసైటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరాన్ని సుందరనందనంగా తీర్చిదిద్దేందుకు అనేక ప్రణాళికలు రచించామని అన్నారు. ప్రజలను భాగస్వాయ్యం చేస్తూ పెద్దచెరువును అలాగే శుద్ధిసేవ పేరుతో బాగుచే9స్తున్నామని ఒక పర్యాటకరంగంగా నగరం మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గేవిధంగా పెద్ద ఎత్తున మొక్కలునాటే క&ఆర్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. విజయనగర వైభవం -2 డాక్యుమెంటరీ పోష్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అతిధివిజయలక్ష్మి గజపతి, కురుపాం సంస్థనం నుంచి శృతీదేవి,పి.టి.సి రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాజాశిఖామణి, ఎస్.వి.ఎన్. ప్యాలెస్ శివకుమార్, డాం.ఎం.వేంకటేశ్వరరావు, గోపాలరావు, ఖజానా శాఖ డిప్యూటి డైరక్టర్ వనజారాణి, పద్మనాభ&, భవాని,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఊటమళ్లలో తాగునీటి ఇక్కట్లు



ఊటమళ్ల పని చేయని వాటర్ ట్యాంకు

నాతవరం : నాతవరం మండలం వల్సంపేట పంచాయతీ ఊటమళ్ల గ్రామంలో రెండు రోజులుగా తాగునీరు సరఫరా కాక పోవడంతో గ్రామస్థులు తాగునీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలో సుమారు 300 మంది జనాభాకు 10వేల సామర్ధ్యం గల ఒకే ఒక మంచినీటి పథకం ఉంది. ఇది కూడా గత రెండు రోజులుగా పని చేయడం లేదు. దీంతో ఊటమళ్ల గ్రామస్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో ప్రజలు నీటి కోసం తహతహలాడుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ జయరాంను సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు.

## పంచాయతీ కార్యాలయాల్లో కుల వర్గీకరణతో కూడిన ఓటరు జాబితాలు ప్రదర్శన



చీడిగుమ్మల పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితాలోని కుల వర్గీకరణ పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రవికుమార్

గొలుగొండ : మండలంలో అన్ని పంచాయతీ కార్యా లయాల లోను కుల వర్గీకరణ చేసిన ఓటరు జాబితాలను శనివారం నుండి ఉంచుతున్నామని ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రవికుమార్ అన్నారు. గొలుగొండలో ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ 1వ తేదీ నుండి 3 వ తేదీ వరకు కుల వర్గీకరణ పై అభ్యర్థనలు తీసుకుంటామన్నారు. వాటిని 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పరిశీలించి సవరణ నిమిత్తం ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. అనంతరం 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి ఓటర్ లిస్టులు తీర్మానము చేస్తామని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి మినీ బాట్మింటన్ పోటీలకు

# పోలీసు పాఠశాల విద్యార్థులు ఎంపిక

**జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్**



విజయనగరం:జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు విజయవాడలో జరగబోవు రాష్ట్ర స్థాయి మినీ బాడ్మింటన్ పోటీలకు ఎంపికయినట్లుగా జిలా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ శనివారం తెలిపారు. ఇటీవల వేసవి బాల్ బాట్మింటన్ శిక్షణ శిబిరాన్ని శార్వాణి పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించగా, ఆసక్తి కలిగిన విద్యార్థులు పలువురు బాట్మింటన్‌లో శిక్షణ పొందారు. ఈ పాఠశాలలో చదువుతూ, శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొనగా, వారిలో నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ఈ నెల 6 నుండి 9 వరకు విజయవాడలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. అండర్10 బాలుర విభాగంలో ఎ. అశ్వంత్, అండర్10బాలికల విభాగంలో బి. భాగ్యశ్రీ, అండర్12 బాలుర విభాగంలో ప్రణయ్, అండర్14 బాలికల విభాగంలో వి. జాహ్నవి ఎంపికయ్యారన్నారు. వీరంతా ఈ నెల 6 నుండి 9 వరకు విజయవాడలో జరిగే మినీ బాల్ బాట్మింటన్ పోటీల్లో పాల్గంటారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎ. అశ్వంత్, బి. భాగ్యశ్రీ, ప్రణయ్ మరియు వి.జాహ్నవిలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీహరిరావు, శంకరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. అప్పారావు, బాట్మింటన్ కోచ్ జమ్ము త్రినాధ్ పాల్గొన్నారు.

## 20న పంచాయతీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ

శ్రీకాకుళం : పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మరో అంకానికి ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. పంచాయతీల్లో వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిని తుది ప్రచురణ చేపట్టాలని పంచాయతీ ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు షెడ్యూల్ జారీ చేసింది. ఇప్పటికే పంచాయతీల్లో ఓటర్ల జాబితాలు రూపొందించగా, వాటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లు గుర్తించేందుకు ప్రస్తుతం సర్వే చేపడుతున్నారు. తాజాగా వచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో ఒక వార్డులో 600 జనాభాకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఒకే వార్డులో 700కు పైబడి ఓటర్లు ఉంటే ఆ వార్డులో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయనున్నారు.

# నిరాశ్రయురాలైన అంగన్వాడీ వర్కర్‌కి రూ.10వేల ఆర్థిక సహాయం

**ఇల్లు మంజూరు చేయాలని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) డిమాండ్**



చెక్‌ను అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన అంగన్వాడీ కార్యకర్తకు అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా సమితి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం జోగుంపేట అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం స్థానిక పేటమాలపల్లిలో నిర్వహించారు. గత నెలలో నర్సీపట్నం ప్రాజెక్టు, గొలుగొండ సెక్టార్ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన కొత్తపాలెంలో అగ్ని ప్రమాదంలో రెండు తాటాకు ఇళ్లు కాలిపోయిన విషయం పాఠశాలకు విధితమే. అందులో ఒక ఇల్లు అంగన్వాడీ కార్యకర్త అయిన కె.వెంకయ్యమ్మకు చెందింది. విషయాన్ని తెలుసుకున్న అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా సమితి నాయకులు ఆర్థిక సహాయం రూ.10వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు చాలీచాలని జీతాలతో విస్తృత సేవలందిస్తున్నారన్నారు. నేటికి ఆర్థిక స్థోమత లేక తాటాకు ఇళ్లల్లో జీవిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం తక్షణమే పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్ల భవానీ, చీడిగుమ్మల సత్య, చిన్నారి, సభ్యులు నాగలక్ష్మి, జయకుమారి, దేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దోమకారక వ్యాధుల నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ



- ప్రతి శనివారం సమీక్షా సమావేశం
- ఈ వారంలో 5 డెంగ్యూ, ఒక మలేరియా కేసు గుర్తింపు
- ఏక్టివ్ సర్వయిలెన్స్ ద్వారా దోమల వ్యాప్తి నిరోధం
- వార్డు ప్రత్యేక అధికారులు మరింత ఉత్సాహంతో సర్వయిలెన్స్ నిర్వహించాలి
- మలేరియా, డెంగూ నివారణకు 810 మంది స్టాఫ్
- జీరో బ్రీడింగ్ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి
- హైరిస్క్ ప్రాంతాలలో ఉదయం పూట ఫాగింగ్, స్ప్రేయింగ్
- 7వ తేది నాటికి 90 శాతం ఓపెన్ సైట్స్, లో లైయింగ్ ప్రాంతాలు గుర్తించి పరిశుభ్ర పరచాలి.

విశాఖపట్నం : నగరంలోని అన్ని వార్డులు, ప్రాంతాలలో దోమకారక వ్యాధులు నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శనివారం దోమకారక వ్యాధుల వ్యాప్తి, నివారణపై అధికారులు, వార్డు స్దాయి స్పెషల్ ఆపీసర్స్ తో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి శనివారం డెంగ్యూ, మలేరియా వ్యాధులపై సమీక్ష నిర్వహించి ఆవారంలో వచ్చిన కేసులపై ఏక్టివ్, ప్యాసివ్ సర్వయిలెన్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. వార్డు స్దాయి ప్రత్యేక అధికారులు, మలేరియా అధికారులు, 810 మంది వర్కర్లు ఈనుమడించిన ఉత్సాహంతో విధులు నిర్వర్తించి జీరో బ్రీడింగ్ లక్ష్యంగా పని చేయాలని ఆదేశించారు. హైరిస్క్ ప్రాంతాలలో ఉదయం పూట ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని బయాలజిస్ట్ పైడిరాజును ఆదేశించారు. 7వ తేది నాటికి 90 శాతం ఓపెన్ సైట్స్, లో లైయింగ్ ప్రాంతాలను గుర్తించి పరిశుభ్ర పరచాలని పేర్కొన్నారు. నగరంలోని అన్ని సంస్దలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, ఆసు పత్రులు, కాలనీ పార్కులను జల్లెడ పట్టాలని ఆదేశించారు. వర్షాకాలం రాకముందే ఏప్రిల్ నుండి దోమల వ్యాప్తి, నివారణపై ప్రత్యేక సామూహిక సర్వయిలెన్స్ చేపట్టినప్పటికి జ్వరాల కేసులు నమోదవుతుండడం పై కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు.

సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి, డిసిఆర్ ఆర్ సోమన్నారాయణ, అదనపు హౌసింగ్ పి.డి చక్రధర్, బయాలజిస్ట్ పైడిరాజు, అందరు జోనల్ కమిషనర్లు, అందరు ఏ.యం.ఓ.హెచ్‌లు, వార్డు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## దశలవారీ మద్యపాన నిషేధం

వడ్డీలు కట్టేందుకు కూడా అప్పులు ఎందుకు చేస్తున్నామని సీఎం నిలదీశారు. ఈ సమీక్షలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, పీవీ రమేశ్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆర్థికశాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ముఖ్యమంత్రి కార్యదర్శి ఆరోఖ్యరాజ్, అదనపు కార్యదర్శి ధనుంజయరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 8న ఉదయం 11.39 గంటలకు సచివాలయం వద్ద మంత్రివర్గ ప్రమాణస్వీకారం జరగనుంది.

## గవర్నర్‌తో జగన్, కేసీఆర్ కీలక భేటీ

రాష్ట్రాలకు సంబంధించిన ఉమ్మడి అంశాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఏపీ పునర్విభజన చట్టంలోని కొన్ని అంశాలపై వివాదాలు ఐదేళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని అంశాలతో పాటు హైదరాబాద్‌లో ప్రభుత్వ కార్యాలయాల భవనాలు అప్పగింత, ఉమ్మడి రాజధానిలోని సంస్థల ఆస్తులతో పాటు ఉద్యోగుల విభజన తదితర సమస్యలపై చర్చించే అవకాశం ఉంది. ఈ సమస్యలన్నింటినీ సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవాలనే ఆలోచనతో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్న నేపథ్యంలో తొలిసారి గవర్నర్ సమక్షంలో జరుగుతున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. విభజన అంశాలపై ఇప్పటివరకు ఉన్న పరిస్థితులు, తదుపరి వ్యవహరించాల్సిన తీరుపై చర్చించే అవకాశం ఉంది. రంజాన్ సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చే ఇఫ్తార్ విందులో ఇద్దరు సీఎంలూ పాల్గొంటారు.

## బాధ్యతలు చేపట్టిన రాజ్‌నాథ్. అమిత్ షా

సహాయ మంత్రులుగా కిషన్‌రెడ్డి, నిత్యానందరాయ్ కూడా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు శ్రీపాద యశో నాయక్ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్.. రాజ్‌నాథ్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. గత ప్రభుత్వంలో నిర్మలా సీతారామన్ రక్షణమంత్రిగా ఉన్న విషయం తెలిసిందే. కాగా.. బాధ్యతల స్వీకారానికి ముందు రాజ్‌నాథ్ దిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపాన్ని సందర్శించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఆయనతో పాటు త్రివిధ దళాల అధిపతులు ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్, ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా, నేవీ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ కూడా ఉన్నారు. దేశ భద్రతను, రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని రాజ్‌నాథ్ ఈ సందర్భంగా ట్వీట్ చేశారు.

### ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా విజయకుమార్‌రెడ్డి నియామకం

కె.ధనుంజయరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఏపీటీడీసీ ఎండీగా ఉన్న ఆయన్ని పర్యాటకశాఖ నుంచి ఉపసంహరించి, కొత్త పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీచేశారు. అంతేకాకుండా సీఎం స్పెషల్ సీఎస్‌గా ఉన్న సతీష్ చంద్ర, ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్, కార్యదర్శులు ఎం.గిరిజాశంకర్, అడుసుమిల్లి రాజమౌళిలు బదిలీ అయ్యారు. వీరిలో రాజమౌళి ఉత్తర్రపదేశ్ కేడర్‌కు చెందిన అధికారి. చంద్రబాబు సీఎం అయిన తర్వాత డెప్యుటేషన్‌పై ఆయన ఏపీలో పనిచేస్తున్నారు.

### టీటీడీ బోర్డు రద్దుకే ప్రభుత్వ నిర్ణయం

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ ని రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. మూడు నాలుగు రోజుల్లో టీటీడీ నిబంధనల్లోని 135 ప్రకారం బోర్డ్ రద్దుకు ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంది. ఎండోమెంట్ కమిషనర్ సిఫార్సు మేరకు ప్రభుత్వం నిర్దిష్ట కారణాలపై టీటీడీ బోర్డ్‌ని రద్దు చేయొచ్చు. ప్రస్తుతం పుట్టా సుధాకర్ యాదవ్ చైర్మన్‌గా ఉన్న బోర్డు ఏడాది కాలానికి రెండో దఫా పదవిలో ఉంది. సాధారణంగా అయితే రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడు తమ బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయినప్పుడు టీటీడీ బోర్డు సభ్యులు రాజీనామా చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇప్పుడు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తాను రాజీనామా చేయనని, అది తన సెంటిమెంట్ అని అందువల్ల ప్రభుత్వం తనను తొలగించుకోవచ్చని చెప్పారు. ఆయన వాదన ఎలా ఉన్నా టీటీడీ బోర్డుని రద్దు చేసేందుకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### ఆన్‌లైన్‌లో 259 టిటిడి కల్యాణ మండపాల బుకింగ్ సదుపాయం

దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల టిటిడి కల్యాణ మండపాలలో 259 కల్యాణ మండ్పాలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని భక్తులకు టిటిడి అందుబాటులోకి తీసుకొచ్చింది. ttd-sevaonline.comవెబ్‌సైట్‌లో టిటిడి కల్యాణ మండపాలను బుక్ చేసుకోవచ్చు.

ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో 215, తెలంగాణలో 77, ఒడిశాలో 01, కర్ణాటకలో 05, కేరళలో 01, తమిళనాడులో 03 కల్యాణ మండపాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. టిటిడి కల్యాణ మండపాల్లో అత్యాధునిక వసతులు కల్పించి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యం టిటిడి కల్పించింది.

వివాహం, ఉపనయనం, నిశ్చితార్థం, నామకరణము (బాలసారె), షష్టిపూర్తి, అన్నప్రాసన, సత్యనారాయణ వ్రతం, రిసెప్షన్ వంటి శుభకార్యాలకు టిటిడి కల్యాణ మండపాలను బుక్ చేసుకోవచ్చు.

### ఎలా బుక్ చేసుకోవాలి..?

ttdsevaonline.com వెబ్‌సైట్‌లో తప్పని సరిగా నమోదు చేసుకోవాలి. అనంతరం రాష్ట్రం, జిల్లా, సంబంధిత ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలి. అక్కడ ఖాళీగా ఉన్న తేదీలను ఎంపిక చేసుకున్న తరువాత ఫొటోతోపాటు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏదోఒకటి అప్‌లోడ్ చేయాలి. కల్యాణ మండపాల స్థాయిని బట్టి నిర్దేశించిన రుసుమును ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత సంబంధిత వ్యక్తులకు, కల్యాణ మండపం పర్యవేక్షణ అధికారికి ఎస్ఎంఎస్ వస్తుంది. ఈ ఎస్ఎంఎస్‌ను చూపి కల్యాణ మండపంలో కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సి ఉంటుంది.

## సేవాభావంతో పనిచేస్తాం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. సేవాభావంతో పనిచేస్తామని, మహిళలపై లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కృషి చేస్తామని వెల్లడించారు. సామాన్యులకు పోలీసు శాఖ చేరువలో ఉంటుందని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తాం. పోలీసు శాఖ తమ కోసమే ఉందని ప్రజలు అనుకునేలా చేస్తాం. పోలీసులకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి అని డీజీపీ తెలిపారు.

డీజీపీగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు గౌతమ్‌సవాంగ్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. గతంలో విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా ఉన్నప్పుడు తరచూ అమ్మవారి ఆలయానికి వచ్చి పూజాదికాల్లో పాల్గొనేవారు. గౌతమ్‌సవాంగ్‌ను ఆలయ ఈవో కోటేశ్వరమ్మ సాదరంగా ఆహ్వానించి ఆలయ మర్యాద ప్రకారం అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# ఆసుపత్రి మేడపై నుంచి పడి రోగి మృతి



భీమునిపట్నం : తగరపువలస ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మేడపైనుంచి రోగి మృతి చెందిన సంఘటన స్థానిక ఎన.ఆర్.ఐ ఆసుపత్రిలో జరిగింది. భీమిలి ఎస్.ఐ సంతోష్ కుమార్ ఇచ్చిన వివరాలు ప్రకారం నాగర్ కర్నూలు కు చెందిన ఎం.విష్ణుమూర్తి(45) స్థానిక దివీస్ కంపెనీ లో సూపర్ వైజర్ గా విధులు నిర్వహి స్తున్నారు. అయితే గతనెల 28న ఈయన కడుపులో నొప్పి గా ఉండడంవల్ల ఎన్.ఆర్.ఐ లో చేరారు.

అయితే ఈయనకు నొప్పి తీవ్రంగా ఉండడంతో ఆసుపత్రి వర్గాలు ఐ.సి.యు లోఉంచారు .

అయితే శుక్రవారం ఆసుపత్రి మేడపైనుంచి పడి మృతిచెందినట్లు ఎస్.ఐ తెలిపారు. ప్రమాదవశాత్తు పడిపోయాడా,లేక ఆత్మహత్య చేసుకున్నాడా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈయనకు భార్య పద్మావతి, ముగ్గురు పిల్లలు ఉన్నారనీ పోలీసు లు తెలిపారు. పోలీసులు కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

## సెంచరీ క్లబ్‌లో సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు



విశాఖ సిటీ: బీచ్ రోడ్డులోని ఎంతో ప్రాచీనమైన సెంచరీ క్లబ్‌లో శనివారం సోలార్ పవర్ సిస్టమ్‌ను సెంచరీ క్లబ్ అధ్యక్షుడు పీ.కే. కిషోర్, కార్యదర్శి వీరభద్ర, ట్రెజరర్ కేశవరావులు ఘనంగా ప్రారంభించారు. అనంతరం రామ్స్ శ్యామ్ సోలార్ పవర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఈ పవర్ సిస్టం వల్ల విద్యుత్తును ఎంతో ఆదా చేయవచ్చని అన్నారు. ప్రస్తుతం వంద కిలోవాట్ సోలార్ పవర్ ప్లాంట్‌ను సెంచరీ క్లబ్‌లో ఏర్పాటు చేశామన్నారు. సుమారు 46 లక్షల ఖరీదుతో ఏర్పాటు చేశామన్నారు. గవర్నమెంట్ సబ్సిడీ 16 లక్షలు ఇచ్చిందన్నారు. 421 యూనిట్‌లను ఉప యోగించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి గవర్నమెంటు కార్యాలయంలో ఈ సిస్టమ్‌ను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

## నీటి కుండీలు ఏర్పాటు

యలమంచిలి రూరల్‌: యలమంచిలిలో పశువుల సంతలో పశువులకు దాహార్తిని తీర్చేందుకు నీటి కుండీలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సింహాచలం తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండు వేసవి కావడంతో పాడి పశువులకు దాహార్తిని తీర్చేందుకు సంతలో నాలుగు నీటి కుండీలను ఏర్పాటు చేయడమే కాకుండా సంత జరుగుతున్న రోజుల్లో కుండీల్లో నీరు నింపే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## కాకరపాడు గురుకుల కళాశాలలో బాలికలకు అవకాశం

కొయ్యూరుః కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు అవకాశం కల్పించాలని కోరుతూ గురుకులం కార్యదర్శికి లేఖ రాసినట్లు పాడేరు ఐటిడిఎ పిఒ డికే.బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. దీనిపై కార్యదర్శి కూడా సానుకూలంగా స్పందించారని, సీట్లు కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తప్పకుండా బాలికలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. బాలికలు ఉన్నత చదువులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఏడాది పది ఉత్తీర్ణత సాధించిన బాలికల సంఖ్య రెండు వేలు దాటిందని, అయితే కళాశాలలు గూడెం, పాడేరు, అరకులో మాత్రమే ఉన్నాయి. దీంతో కొయ్యూరులో కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిలో భాగంగా పోస్టుమెట్రిక్ హాస్టల్ భవనం నిర్మాణం చేపట్టారు.

# బడి బస్సులకు కొత్త నిబంధనలు కట్టుదిట్టం

### మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు

నర్సీపట్నంః పాఠశాలల బడి బస్సుల విషయంలో నిబంధనలు కట్టుదిట్టం చేసినట్లు నర్సీపట్నం ఎంవి ఇన్‌స్పెక్టర్ సంజీవరావు తెలిపారు.

శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బడి బస్సులో పిల్లలు ఎంత మంది ప్రయాణిస్తారన్నది ముందుగానే రవాణాశాఖ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అనుమతి పొందిన సంఖ్య కంటే విద్యార్థులు ఎక్కువగా ఉండకుండా చూడటం కోసమే ఈ విధానం అమల్లోకి వచ్చిందన్నారు. బస్సు యాజమాని జూన్ 12లోగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాలన్నారు. నర్సీపట్నం మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ పరిధిలో 14 మండలాల్లో 170 వరకు బస్సులు ఉన్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం ఈ ఏడాది నుంచి ఈఐబి ఫారాన్ని యాప్‌లో నమోదు చేయాలన్నారు. డ్రైవర్లకు ఐదేళ్ల అనుభవాన్ని తప్పనిసరి చేశామన్నారు. డ్రైవర్ వయస్సు 60 ఏళ్లకు మించకూడదని, డ్రైవింగ్ లైసెన్సుని ఆధార్‌తో అనుసంధానం చేయాలన్నారు. బస్సు సహాయకుడితో పాటు యాజమాని వేలిముద్రలను తీసుకుంటామన్నారు.

## కులాల వారీగా ఓటరు జాబితాలపై అభ్యంతరాలు తెలియజేయాలి

రావికమతంః స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పంచాయతీల వారీగా ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసి జాబితాను ప్రకటించడం జరిగిందని, దీనిపై అభ్యంతరాలుంటే ఈ నెల 3వ తేదీలోగా తెలియజేయాలని ఈవోపిఆర్‌డి మహేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీల వారీగా ఓటరు జాబితాను ప్రకటించామన్నారు. మండలంలో 54,732 మంది ఓటర్లు ఉన్నారని, మొత్తంగా 24 పంచాయతీలలో 248 వార్డులను ఏర్పాపటు చేసినట్లు తెలిపారు. ఫారం2 చేర్పులకు, ఫారం3 తొలగింపు, ఫారం4 సవరణలకు సంబంధించి కార్యదర్శులకు ఫారాలు అందించామన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలపై అభ్యంతరాలుంటే రిజర్వేషన్‌కు సంబంధించిన ధృవపత్రాలను అందజేయాలని సూచించారు. ప్రతీ పంచాయతీలో ఓటరు జాబితాను విధిగా ప్రదర్శించాలన్నారు.

## నేడు రోలుగుంటలో ఎమ్మెల్యే ధర్మశ్రీకి సన్మానం

రోలుగుంటః మండల కేంద్రం రోలుగుంటలో ఆదివారం చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని ఘనంగా సత్కరించనున్నట్లు రోలుగుంట మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ధర్మశ్రీని సన్మానించిన తర్వాత ఆయన స్థానిక ఎన్నికలపై మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తొలిసారిగా మండలానికి వస్తున్న ధర్మశ్రీ మండల పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతారని, తర్వాత సన్మాన కార్యక్రమంలో పాల్గంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదే రోజు రాత్రి ఇక్కడ భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కౌలు రైతులు రుణ అర్హత కార్డులు నమోదు చేసుకోవాలి



నాతవరంః కౌలు రైతుల రుణ అర్హత కార్డులు నమోదు చేసుకోవాలని నాతవరం డిప్యూటి తహశీల్దార్ మురళీధర్ అన్నారు. శనివారం గుమ్మడుగొండ గ్రామంలో కౌలురైతుల గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల గుర్తింపు కార్డుల మంజూరు వల్ల పట్టాదారులకు కౌలు రైతులతో ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. విత్తనాలు, ఎరువులు, అందరికి అందిస్తామన్నారు. గుమ్మడుగొండలో నిర్వహించిన సమావేశంలో సుమారు 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మన్మధరావు, వీఆర్వో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



భీమునిపట్నంః జన్మదినం జరుపుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్బం హరిని భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో విశాఖలో ఉన్న హరి ఇంటికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు పవన్ శుభాకాంక్షలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 2.. మనందరికీ పండుగ రోజన్న ఆయన.. తెలంగాణ ప్రజల కల సాకారమైన రోజన్నారు. అనేక మంది యోధుల త్యాగ ఫలంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ తన పార్టీ తరపున తెలంగాణలో అభ్యర్థులను బరిలో నిలిపారు.

## ఘనంగా టీడీపీ అధ్యక్షుడు నూకరాజు జన్మ దిన వేడుకలు



భీమునిపట్నంః తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు 50వ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య గంటా నూకరాజు కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు పార్టీ అభిమానులు తెచ్చిన గజమాలలు, పూలదండలు శాలువలతో ఘనంగా సత్కరించారు. గంటా నూకరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే నేరెళ్లవలసలో ఉన్న శ్రీ సాయి సద్గురు వృద్ధాశ్రమంలో ఉన్న సభ్యులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ జన్మదినాన్ని పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైనప్పటికీ మీరెవరు అధైర్యపడవద్దని, మీకు ఎప్పుడు ఏ సందర్భంలో ఏ సమస్య వచ్చినా మీ అందరికీ అండగా నేనున్నానని, నా జీవితమంతా ప్రజా సేవకే అంకితమని, అధికారంలో ఉన్నా లేకపోయినా పేదప్రజల పక్షాన నేనుంటానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేరకు తోడు నీడలా, మీకు అండగా ఉండే నాయకులను గెలిపించుకుంటే మీ ఇంటి పెద్దకొడుకులా మీ కష్టాల్లో తోడుగా ఉంటా నని, అందువలన జరిగిపోయిన దానిగురించి బెంగ పెట్టుకోకుండా, జరగబోయే ఎన్నికలు గురించి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని గత 30 సంవత్సరాలు నుండి నాకు అండగా నిలబడిన ప్రతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పుర్రపజలకు నా హృదయ పూర్వక నమస్కారాలు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, చురకల రమణ, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, చోడిపిల్లి సాయి, డెక్కతి సూర్యనారాయణ, దాసరి వెంకటేష్, గురునాథ్, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, కుప్పిల దుర్గ, గూడుపు రాజు, జలగడుగుల మురళి, సురేష్, రమేష్, కృష్ణారావు మాస్టర్, దాసరి వేణుగోపాల్, కందుల సుశీదరావు, పుక్కళ్ళ లక్మి కుమారి, మట్టా దేవి, మేరుగు, అల్లిపిల్లి గురువులు, మేరుగు రాజు, పుక్కళ్ళ అమ్మోరు, వెంకటలక్ష్మి, కొండ్రు శేఖర్, వాసుపల్లి వంశీ, మట్టా దాసు, మట్టా దేవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు

భీమునిపట్నంః కందుకూరి వీరేశలింగం శత వార్షిక వర్ధంతిని పురస్కరించుకుని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ ప్రాథమికొన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలు కందుకూరి వీరేశలింగం జీవిత విశేషాలుపై తెలుగు, హిందీ భాషలలో నిర్వహించారు. ఈపోటీలు హిందీ, తెలుగు భాషలలో విద్యార్థినీ, విద్యార్థులు రాశారు. ఈ పోటీలలో 40మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతరం ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు జన్మదినం సందర్భంగా ఆయనకు విద్యార్థులు శుభా కాంక్షలు తెలిపారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు నూక రాజుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండిట్ నెహ్రు జీవీఎంసీ ఉన్నత పాఠశాల అధ్యాపకులు, ఆదర్శ హిందీ ప్రేమీమండలి హిందీ టీచర్ దుర్గా సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభ్యున్నతికి కృషిచేస్తా

### ఆదరణ పథకం పనిముట్లు పంపిణీ .. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నంః ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనులు చేస్తుందని భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. భీమిలి మండలం అన్నవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఫేజ్ -2 ఆదరణ పథకం పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను మత్స్య కారుడిగా జన్మించకపోయినా వారంతా తనని ఓ కుటుంబ సభ్యునిగా ఆదరిస్తున్నారని తెలిపారు. మత్స్య కారుల అభ్యున్నతి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆదరణ పథకం క్రింద మంజూరైన సైకిళ్ళు, కుట్టు మిషన్లు, పాల కేన్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## మాదక ద్రవ్యాలు పట్టివేత

హైదరాబాద్: నగరంలోని ఫిల్మ్‌నగర్‌లో మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇద్దరు నిందితుల వద్ద 8 సీసాల మత్తు ద్రావణాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిగరేట్‌లో కలిపి తీసుకునేలా కొత్తరకం మత్తు ద్రావణంను నిందితులు తయారు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ప్రముఖ జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు నేవల్ శ్రీను మృతి

### - సోకసంద్రంలో బాక్సింగ్ క్రీడాకారులు



సింధియా: పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురంనకు చెందిన ప్రముఖ జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు, దుర్గా దేవి బాక్సింగ్ శిక్షణ సంస్థ వ్యవస్థాపకుడు, కొచ్ సోమాదుల శ్రీను(నేవల్‌శ్రీను) అనారోగ్యకారణంగా శనివారం మృతిచెందాడు. మరణ వార్త తెలియడంతో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారులు, అభిమానులు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. శ్రీను గత కొంతకాలంగా అనారోగ్యకారణాల వలన ఇంటికే పరిమితమైయ్యారు. గతంలో బాక్సింగ్ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అవార్డులతో పాటు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు, పేరుతెచ్చుకున్నారు. దీంతో ఇండియన్ నేవీలో ఉద్యోగం రావడంతో విధులను నిర్వహించి, సర్వీసు పూర్తిగా చేసిన అనంతరం ప్రవేటుగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే బాక్సింగ్ అంటే మక్కువతో ఒక వైపు విదులు నిర్వహించడం తోపాటు ఆశక్తి గల క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ కూడా ఇచ్చేవారు. అంతే కాకుండా శ్రీ దుర్గాదేవి బాక్సింగ్ శిక్షణ సంస్థను స్థాపించి శ్రీహరిపురం గుల్లలపాలెం జీవీయంసీ క్రీడామైదానంలో చిన్నారులకు ఉచితంగా శిక్షణ నిచ్చి వారిని ఉత్తమ బాక్సింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దాడు. ఈయన శిక్షణలో పలువురు రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాక్సింగ్ క్రీడలలో పాల్గొని బహుమతులు పొందుతున్నారు. శ్రీను మృతదేహాన్ని పలువురు ప్రముఖులతోపాటు, నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్



సౌత్ ఇండియా బాక్సింగ్ అధ్యక్షులు గుర్రాల రామారావు, నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ యువజన కార్యదర్శి అనపర్తి సైదా సుధర్శన్‌లు పరామర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాక్సర్ సుధా మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు మేమంతా కృషి చేస్తామని, ఆయన బాక్సింగ్ క్రీడకు చేసిన సేవలు మరువలేనివని, అలాగే ఆయన స్థాపించిన శ్రీ దుర్గాదేవి బాక్సింగ్ శిక్షణ సంస్థను దత్తత తీసుకొని కొనసాగిస్తామని, శ్రీను ఆశయాన్ని నెరవేర్చుతామని అన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబురాజును అభినందించిన ఉపాధ్యాయ బృందం

అచ్యుతాపురం : వైసిపి యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు)ను శనివారం ఆయన స్వగృహంలో మండలానికి సంబందించిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సమాఖ్య ఉపాధ్యాయ బృందం,ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నర్మాల కుమార్ , ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సమాఖ్య మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వెంకటపతిరాజు ,మోటూరు త్రినాధస్వామి ,రాష్ట్ర కౌన్సిలర్ పాతిమా మోబిన్ బేగం ,ధర్మిరెడ్డి సత్యనారాయణస్వామి ,సరళాదేవి ,పట్నాల నాగేశ్వరరావు ,నక్కా అప్పలనాయుడు ,నరసింగరావు ,రామేశ్వరరావు ,తురాయి సత్యనారాయణ,శంకరరావు ,గాలి రమేష్ ,మణికుమార్ తదితరులు ఉన్నారు .



# విజయభాను సంపాదకీయం

## పొరపాట్లు చక్కదిద్దుకోవాలి

ప్రధాని మోదీ రెండవ పర్యాయం పాలనపై అత్యంత ఆసక్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఆయన తనదైన తరహాలో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరుచుకున్నారు. మోదీకి సైద్ధాంతిక- రాజకీయ కవల సోదరుడి వంటి అమిత్ షాకు మంత్రివర్గంలో చోటు కల్పించడం ప్రధానాంశం. గుజరాత్ రాజకీయాలలో, దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో అమిత్ షా కరుకుదనం తెలిసినవారికి హోం మంత్రిగా ఆయన కఠినంగా ఉండవచ్చుననే అభిప్రాయం కలుగుతుంది. మోదీ ఎన్నికల ముందు నుంచే పెద్ద తలకాయలను పక్కనపెడుతూ పోయారు. మంత్రివర్గ కూర్పులోనూ ఈ పోకడ కనిపిస్తున్నది. పైకి చెబుతున్న కారణాలు ఏమైనప్పటికీ అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, సుమిత్రా మహాజన్ వంటి ఉద్దండులు ఈ లోక్‌సభలో, మంత్రివర్గంలో లేరు. కేంద్ర మంత్రివర్గంలో ప్రాంతాల వారీ సమతుల్యం లోపించిందనే విమర్శ కూడా ఉన్నది. దక్షిణాది రాష్ట్రాల వారికి కేంద్రంలో తమ భాగస్వామ్యం కరువైందనే బాధ ఇప్పటికే పేరుకుపోయి ఉన్నది. పన్నుల ఆదాయంలో 30 శాతం దక్షిణాది రాష్ట్రాల నుంచే వస్తున్నది. జీడీపీలో 25 శాతం దక్షిణాది వాటానే. అయినా సరే, మంత్రివర్గ నిర్మాణాన్ని పార్టీ కోణంలో చూస్తూ, యూపీ, బీహార్, మహారాష్ట్ర వంటి తమకు పట్టున్న రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇవ్వడం భావ్యం కాదు. కాంగ్రెసేతర రాజకీయపక్షం ఐదేండ్లు పాలించి మళ్ళా అధికారం చేపట్టడం ఇదే మొదటిసారి. దీన్ని మోదీ ఘనతగా గుర్తించకతప్పదు. అయితే మోదీ మొదటి పర్యాయం పాలనలో అనుసరించిన వివాదాస్పద విధానాలు కొనసాగుతాయా అనే ఆందోళన కూడా వ్యక్తమవుతున్నది. మోదీ పాలనపై ప్రజాభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలంటే, సార్వత్రిక ఎన్నికలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుంటే సరిపోదు. 2014 ఎన్నికలలో బీజేపీ విజయం తర్వాత- యూపీ, బీహార్ ఉప ఎన్నికలలో బీజేపీకి ఎదురుగాలి వీచింది. మోదీ- అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలలో గెలువడానికి బీజేపీ చాలా కష్టపడవలసి వచ్చింది. బీజేపీకి పట్టుగొమ్మలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పరాజయం పొందింది. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కాలంలో పుల్వామా ఘటన జరిగింది. బాల్‌కోట్ ఘటన, పైలట్ అభినందన్ పాకిస్థాన్‌లో బందీగా మారి విడుదల కావడం వంటి అనేక గొలుసు సంఘటనలు ఎన్నికలపై ప్రభావాన్ని చూపాయి. దేశ పరిస్థితి విషమంగా ఉందని భావించడం, బీజేపీకి దీటుగా ప్రతిపక్షాలు సమీకృతం కాకపోవడం వల్ల మళ్ళా మోదీ వైపే ప్రజలు మొగ్గారు. బీజేపీ సంప్రదాయంగా బలంగా ఉన్న రాష్ట్రాలలోనే కాకుండా కొత్త ప్రాంతాలలోనూ మద్దతు వ్యక్తమైందనేది కూడా గమనార్హమే. ఆశ్చర్యకరంగా దక్షిణాదిన తెలంగాణ వంటి రాష్ట్రంలో కూడా బీజేపీకి ప్రాతినిధ్యం లభించింది. ఈ మద్దతు కొన్ని పరిణామాల తక్షణ స్పందనే తప్ప, మొదటి పర్యాయం పాలనలో అనుసరించిన వివాదాస్పద విధానాలకు ఆమోదం కాదు. ఈ విషయం బీజేపీ పెద్దలు పైకి చెప్పకపోయినా, ప్రధాని మోదీకి స్పష్టంగా తెలుసు. మోదీ మొదటి విడుత పాలనలో పలురంగాల్లో వైఫల్యాలూ ఉన్నాయి. విదేశీ వ్యవహారాల వంటివి సామాన్య ప్రజలు అందరూ పట్టించుకోకపోవచ్చు. కానీ సామాజిక ఆర్థికాంశాలు వారి జీవనంపై ప్రభావం చూపుతాయి. అందువల్ల ఎన్నికలలో వాటి ప్రభావం కనబడుతుంది. గత ఐదేండ్లలో బలహీనవర్గాలపై సాగిన దాడులు ఆయా వర్గాల వారినే కాదు, సామరస్య జీవనాన్ని కోరుకుంటున్న వారందరిని కలవరపెట్టాయి. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి నిర్ణయాలు ప్రజలలో తీవ్ర వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. ఆ ప్రభావం ఆ తర్వాతి ఎన్నికలలో కనిపించింది. మోదీ ఈ వాస్తవాన్ని గ్రహించారనేది, ఇటీవల ఎన్డీయే ఎంపీల సమావేశంలో ఆయన ప్రసంగాన్ని బట్టి అర్థమవుతున్నది. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అనే పాత నినాదానికి అదనంగా సబ్‌కా విశ్వాస్ అనే పదాన్ని తన ప్రసంగంలో జోడించారు. అల్పసంఖ్యాక వర్గాలలో భయాందోళనలను పాత పాలకులు కల్పించారని పైకి అన్నప్పటికీ, వారిలోని ఆందోళనలను తొలిగించాలని చెప్పక తప్పలేదు. బీజేపీ బలోపేతమైనందువల్ల భారతీయ సమాజాన్ని ఏకశిలా స్వరూపంగా భావించే సంఘ్ పరివార్ భావనలు అమలవుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో- ప్రాంతీయ ఆకాంక్షలను గౌరవిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. మోదీ ప్రభుత్వం చేయవలసిందల్లా ఈ హామీలను గౌరవించడం, సామాజిక శాంతిని నెలకొల్పడం. ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిపోయినందు వల్ల ఈ రంగంపైనా మోదీ తక్షణం దృష్టిపెట్టాలె. గతంలో జరిగిన పొరపాట్లు చక్కదిద్దుకోవాలె. మోదీ మొదటి వందరోజుల పాలనలో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చ సాగుతున్నది. పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం లేదా విదేశీ సంస్థలకు అప్పగించడం, వంటి అనేక ప్రతిపాదనలు వినబడుతున్నాయి.

# ఆకట్టుకున్న కృష్ణగీతాలు



విశాఖపట్నం : ఘనంగా సూపర్ స్టార్ జన్మదిన వేడుకలు మెలోడి క్రియేటర్స్ ఆధ్వర్యంలో నటశేఖర కృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం ప్రేమసమాజం ఆడిటోరియం 'రగిలింది విప్లవాగ్ని ఈరోజు' శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించారు. గాయకులు కడలి, ఎం.మాధవరావు, ఎం.ఎస్. మాధవ్, మహ్మద్ ఖాన్, సిహెచ్.వి.సత్యనారాయణ, రమేష్, ఫణీంద్ర, కోటేశ్వరరావు, పుండరీకుమార్, రఘు, సత్యవతి, శ్రీదేవి, సి.వి.రాజేశ్వరి తదితరులు కృష్ణ నటించిన గీతాలతో ప్రేక్షకుల్ని అలరించారు.

కీ-బోర్డుపై సోమేష్, తబలాపై కరుణాప్రసాద్, అప్పలరాజు, ప్యాడ్స్ పై పూర్ణ, జాజ్ పై పైడిరాజు, కాంగోపై మెలోడి సత్యనారాయణలు వాద్యసహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్. ఎన్.రాజు, సంఘసేవకులు తిలక్ పట్నాయక్లను నిర్వహకులు ఘనంగా సత్కరించారు.

తొలుత కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, వికసం గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, ఘంటసాల స్పోర్ట్స కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, బి.వి.పి. కార్యదర్శి సోమరాజు, సోషల్ మీడియాక్లబ్ కార్యదర్శి సన్ మూర్తి, ఆధ్యాత్మికవేత్త యం.వి.రాజశేఖర్, డా ఉషాచీరాల తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# 'జీవన ప్రయాణం'

కవి సమయం

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుఱ్ఱన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# అందరికీ 'అమ్మఒడి' వర్తింపజేయాలి




నూతన రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి' అనే పథకమును పిల్లలను పాఠశాలలకు పంపించే ప్రతి విద్యార్థి అమ్మ కు సంవత్సరమునకు పదిహేనువేల రూపాయిలు చొప్పున ఇవ్వబడుతుందని ఎన్నికల సమయంలో ఈ నాటి మన ముఖ్యమంత్రి గౌరవనీయులైన వై ఎస్ జగన్మోహన రెడ్డి ప్రకటించడం జరిగింది. ప్రతి తల్లిదండ్రి కూడా ఈ పథకం అందరికీ వర్తిస్తుందనే భావనలో ఉన్నారు. కానీ ఇప్పుడు కొన్ని ప్రభుత్వ సంఘాల వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని, వర్తింప చేయాలని తెలియచేస్తున్నారు.

నిజానికి ప్రైవేటు పాఠశాలల్లో చిన్న పాఠశాలలయొక్క సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నది. అలాంటి బడ్జెట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. వారందరూ కూడా చాలా వరకూ పేద కుటుంబానికి సంబంధించినవారు. ఇలాంటి బడ్జెట్ పాఠశాలల్లో చదువుచున్నటువంటి పేద విద్యార్థుల తల్లిదండ్రుల వలన ప్రభుత్వానికి సుమారుగా సంవత్సరానికి యాభై వేల రూపాయిలకు పైగా ఖర్చు తగ్గుతుంది.

అలాంటి చిన్న చిన్న బడ్జెట్ పాఠశాలల్లో చదువుకొంటున్నటువంటి పేద విద్యార్థులు అందరికి కూడా అమ్మఒడి' పథకం తప్పనిసరిగా వర్తింపజేయాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

# పంచాంగం

మాసం : వైశాఖ తిథి : చతుర్ధశి సా.4.08; కృత్తిక రా.12.43; ప.వ.12.26ల 2.04. | ఆదివారం 02-05 -2019

**మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెర వేరు తాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిధునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధు మిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందు తారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మాన సిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసు కుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్త గలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తు తం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించాలి.

# అధికారుల నిర్లక్ష్యానికి మంచి నీరు వృథా

## పట్టించుకోని ఎం ఈ ఎస్ యంత్రాంగం





ములగాడ: అసలే ఎండాకాలం మండుతున్న ఎండల్లో త్రాగునీరు దొరకక పారిశ్రామిక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఒకవైపు మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ సంస్థ అధికారుల నిర్లక్ష్యానికి గత వారం రోజుల నుంచి సంస్థకు చెందిన పైపులైను తుప్పు పట్టి రెండువైపులా పెద్ద రంధ్రములు పడటంతో మంచినీరు వృధాగా మురికి కాలువ లోకి చేరుతుంది వివరాల్లోకెళ్తే మల్కాపురం మరిడిమాంబ ఆలయం ప్రధాన రహదారి గడ్డకు ఆనుకొని ఉన్న పైపులైను పూర్తిగా చెడిపోయింది ఈ నీటి సరఫరా మింది గ్రామం నుంచి ఎక్కడ ఉన్న ఎం ఈ ఎస్ సంబంధించిన అన్ని కార్యాలయాలకు మరియు నిర్వాసితులకు తాగునీరు సరఫరా జరుగుతుంది కానీ ఇక్కడ జరిగిన పైపులైన్ లీక్ ను ఎంఈఎస్ అధికారులు

అధికారులు పట్టించుకోకపోవడంతో వారం రోజుల నుంచి అధిక శాతం నీరు వృధాగా మురికి కాలవలో కలిసిపోతుంది నిత్యం ఎంఈఎస్ అధికారులు ఈ ప్రాంతం రహదారి గుండానే రాకపోకలు చేస్తూ ఈ సమస్యను చూస్తున్న స్పందించ కపోవడంతో ఈ సమస్య మరింత అధికమవు తుంది.

దీనిపై సంబంధిత అధికారులు స్పందించి మరమ్మ తులు చేపట్టి నీరుని వృధా కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# కార్మిక చట్టాలు అమలు చేయకపోతే పోరాటం తప్పదు - దేవఅప్పలరాజు



ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థలో కార్మికులకు కాంట్రాక్టర్లు కనీస వేతన విషయంలో కోతలు నిర్వహిస్తూ కనీస వేతనాలకు గండి కొడుతున్నారు దీనిపై విశాఖ ఇండస్ట్రియల్ ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్ సహాయ కార్యదర్శి దేవర అప్పలరాజు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ హెచ్పిసిఎల్ కర్మాగారంలో కార్మికులకు కు కనీస వేతన విషయాల్లో అన్యాయం జరుగుతుందని కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని వీటిపై గతంలో మా సంఘం నుంచి ఎన్నో మార్లు సమస్యను యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ సమస్యలపై పోరాటం సాగిస్తామని అదేవిధంగా ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కార్మికునికి ప్రయాణపు ఖర్చుగా రోజుకి 80 రూపాయలు ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది దీనికి అనుగుణంగా కాంట్రాక్టర్లకు పిలిపించి యాజమాన్యం మాట్లాడగా ఈ చెల్లింపులపై కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ సమస్య మరింత జటిలమయ్యింది దీంతో కార్మికులు ఇటు కాంట్రాక్టర్లు పక్క అటు యాజమాన్యం పక్కా నలుగుతూ కార్మికులకు అన్యాయం జరుగుతుంది మాట వాస్తవం

# నవయువ వైతాళికుడు కందుకూరి



( మొదటి పేజీ తరువాయి )

అత్యాచారాలు తదితర సాంఘిక దురాచాల రూపుమాపేందుకు ఎంతగానో కృషిచేశారన్నారు. వితంతువులపై సమాజంలో ఉండే చులకలన భావాన్ని నిర్మూలించేందుకు వితంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పిల్లలకు పాఠాలతో పాటు సంఘ సంస్కరణ భావాలను బోధించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సమాజ సమతుల్యతకు, సమాజంలో నెలకొన్న దురాచాలను నిర్మూలించేందకు కృషిచేయడమే ఆ మహనీయునికి చేసే నిజమైన నివాళి అన్నారు. తాను ఈ మధ్య కాలంలో లాటిన్ అమెరికాలో పలు ప్రాంతాలు సందర్శించానని, వారి మాతృభాష ఏదంటే ఎవరూ సరైన సమాధానం చెప్పలేకపోయారన్నారు. అయితే వారంత మాట్లాడేది స్పానిష్ భాషమాత్రమే అన్నారు. విదేశీ దండయాత్రలు, వారి ప్రాభల్యంతో మాతృభాషనే వారు మరిచిపోయారన్నారు. అయితే అటు వంటి విపత్కర పరిస్థితులు మన దేశంలో చోటు చేసుకోకపోవడాని ముఖ్యకారణం కందుకూరి వీరేశ లింగం పంతులు లాంటి సంఘ సంస్కర్తలే అన్నారు. మాతృభాషలోనే సరళ మైన రచనలు, కవితల ద్వారా ప్రజలను



జాగృతిపరుస్తూ విదేశీయుల భావ జాలం నుండి కాపాడారన్నారు. మాతృభాష తల్లి వంటిదని, పరభాష కళ్ల అద్దాలు వంటివని ఆయన అభివర్ణించారు. మాతృ భాషను అభివృద్ధి పరి స్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, మాతృ భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకించాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న రచయితలు, మేధాలు, కవులు మాతృభాష అభివృద్ధికి కృషిచేయాలని, ఇందుకు ప్రభుత్వాలు కూడా తమ వంతు సహకారాన్ని అందజేయాలని ఆయన కోరారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది మే 27 ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆవరణలోనే శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు శత వర్ధంతి సమాపనోత్సం ప్రారంభించడం జరిగిందని, ఆ కార్యక్రమాల ముగింపు సభకు భారత ఉప రాష్ట్ర పతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. మొజాయిక్ సాహిత్య సంస్థ అద్యక్షులు ఎల్.ఆర్.స్వామి, ఐ.ఐ.ఎం. డైరెక్టర్ అచార్య ఎం.చంద్ర శేఖర్, తూమాటి సంజీవ రావు తదితరులు ఈ సమావేశంలో ప్రసగించారు.




## నేడు శ్రీ పైడితల్లమ్మ పండగ సమావేశం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి సోదరీ గ్రామ దేవత అయినటువంటి శ్రీ పైడితల్లమ్మ వారి పండగ తేదీ మరియు నిర్వహణ కొరకు చర్చించుటకై సింహాచలం దేవస్థానం వారు కొండ ద్రిగువున గల శ్రీ నృసింహ సదన్ లో ఆదివారం ఉదయం 11:30 గంటలకు సమావేశం గ్రామపెద్దలు మరియు దేవస్థానం అధికారులతో నిర్వహించనున్నట్టు కావున గ్రామప్రజలు ఎవన్మందీ ఈ పండగ సమావేశంలో పాల్గొనాల్సిందిగా దేవస్థానం అధికారులు కోరారు.

### గిరిజన మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
## నిందుతుడని కఠినంగా శిక్షించాలి


అరకులోయ : అరకులోయ మండలం లోతేరు పంచాయతి పెడవలస గ్రామ నివాసి అయిన పూజారీ రోజా 19 ను అత్యాచారం చేసి హత్యచేసిన వారికి ఎస్సీఎస్టీ ఎట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలని, కుటుంబాన్ని ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిఆదు కోవాలని సీపీఎం నాయకులు అనంతగిరి ఎమ్పిటిసి దీసరి గంగరాజు డిమాండ్ చెయ్యడమైనది.అ చ్యుతాపురం మండలం పూడిమడక జంగు లూరు జంక్షన్ వద్ద ఒక అపార్టుమెంటూలో గత 2 ఏళ్లనుండి తాపీమేస్త్రీగా పనిచేస్తున్న గిరిజనేతరుడు సురేష్ అనే తాపిమేస్త్రీ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గిరిజన మహిళ ఒప్పుకోకపోవడం వలన దారుణంగా కొట్టి మెట్లపై నుండి తోసివేయ్యడంవలన దారుణంగా తీవ్ర గాయలై విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించింది. ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాన్ని నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, నిందితునికి వెంటనే అరెస్టు చేసి ఎస్సి ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది.

## అవినీతి చెత్తపై పోరాటం



విశాఖపట్నం : డంపింగ్ యార్డునుండి వెలువడుతున్న విషవాయువుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించి, అవినీతికి పాల్పడుతున్న జివియంసి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల న్యాయ పోరాటానికి దిగుతానని ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకుడు పి.వి.గిరిధర్ అన్నారు. ఉషోదయ జంక్షన్ వారి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జివియంసి సిబ్బంది స్వచ్ఛ భారత్ మిషన్‌ను తుంగలోకి తొక్కి ఎంఎస్‌డబ్ల్యూఎం రూల్స్ 2016 ప్రకారం మున్సిపల్ సాలిడ్ వేస్ట్, ఘన వ్యర్థ నిర్వహణను, వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలించాలన్నారు. రోజుల కొలదీ తడి చెత్త నిలువ వలన లీచేట్ అనే ద్రావకం బురద రూపంలో నిలువ వుండి, దోమలకు నెలవై, పర్యావరణానికి ప్రమాదకరంగా తయారైనది. మొక్కల కుండీలలో, ఫ్రిజ్‌ల కింద నిలువ ఉండే పది, పదిహేను చుక్కల నీళ్ళ గురించి ప్రజలకు జాగ్రత్తలు పడాలని తెలిపారు.

## కార్మిక చట్టాలు అమలు చేయకపోతే పోరాటం తప్పదు
### డిమాండ్ చేస్తున్న దేవఅప్పలరాజు



ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థలో కార్మికులకు కాంట్రాక్టర్లు కనీస వేతన విషయంలో కోతలు నిర్వహిస్తూ కనీస వేతనాలకు గండి కొడుతున్నారు దీనిపై విశాఖ ఇండస్ట్రియల్ ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్ సహాయ కార్యదర్శి దేవర అప్పలరాజు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ హెచ్పిసిఎల్ కర్మాగారంలో కార్మికులకు కు కనీస వేతన విషయాల్లో అన్యాయం జరుగుతుందని కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని వీటిపై గతంలో మా సంఘం నుంచి ఎన్నో మార్లు సమస్యను యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ సమస్యలపై పోరాటం సాగిస్తామని అదేవిధంగా ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కార్మికునికి ప్రయాణపు ఖర్చుగా రోజుకి 80 రూపాయలు ఇవ్వవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది దీనికి అనుగుణంగా కాంట్రాక్టర్లకు పిలిపించి యాజమాన్యం మాట్లాడగా ఈ చెల్లింపులపై కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ సమస్య మరింత జటిలమయ్యింది దీంతో కార్మికులు ఇటు కాంట్రాక్టర్లు పక్క అటు యాజమాన్యం పక్కా నలుగుతూ కార్మికులకు అన్యాయం జరుగుతుంది మాట వాస్తవం.

## బడులు తెరిచే నాటికే పాఠ్యపుస్తకాలు!

రాజాం: సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించేందుకు విద్యాశాఖ నడుంబిగించింది. జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పిల్లల చేతికి పుస్తకాలు అందించాలన్నది సంకల్పం. దీనికి అవసరమైన చర్యలు చాలా రోజుల క్రితమే చేపట్టారు. ఇప్పటికే చాలా వరకు పుస్తకాలు జిల్లాకు చేరడంతో వాటిని మండలాలకు చేరవేశారు. వీటిని విద్యార్థులకు అందజేయడమే తరువాయిగా యంత్రాంగం చెబుతోంది. ఇది సాకారమైతే ఏటా ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. 14.20 లక్షల పాఠ్య పుస్తకాలు అవసరం కాగా ఇంత వరకు మండల కేంద్రాలకు చేరినవి 9.28 లక్షలు. అంటే 4.92 లక్షలు పాఠ్యపుసకాలు ఇంకా చేరాలి.

## డొంకినవలస గ్రామంలో తక్షణమే మెడికల్ క్యాంప్ పెట్టాలి
### - సీపీయం పార్టీ నాయకులు, కొండలరావు, వెంకటరమణ డిమాండ్

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, హుకుంపేట మండలంలోని గన్నేరుపుట్టు పంచాయితీడొంకినవలస గ్రామంలో కలుషిత నీళ్లు త్రాగుతూ సగం గిరిజనులు విషజ్వరాలు, తల బాధ, వాంతులతో, నీళ్ల విరోచనాలతో ప్రజలు బాధపడుతున్నారు. గ్రామ ప్రజలు కలుషితమైన నుయ్యి,ఊట నీళ్లు త్రాగు తున్నారు. గ్రావిటీ స్కీమ్ పాడై చుక్క నీరు రావటం లేదు, 2కిలో మీటర్ల దూరం లోని నుయ్యి, పొలాల్లోకి ఊటలనుండి మహిళలు కలుషిత, నీళ్లు మోసుకుస్తున్నారు.ఆ నీళ్లు త్రాగి గ్రామ ప్రజలందరూ అనారోగ్యం పాలయ్యారు. తక్షణమే ఐటిడీఏ పీఓ, ఎండీవో, మెడికల్ అధికారులు స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందించాని సీపీయం పార్టీ నాయకులు కొండల రావు, వెంకటరమణ డిమాండ్ చేశారు. గ్రామంలో 65 కుటుంబాలు ఉంటే ప్రతీ కుటుంబంలో ఒకరు,ఇద్దరు వ్యాధితో బాధపడుతున్నారు.జ్వరాలుతో బాధపడుతున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.యకొండలరావు45,కొండమ్మ44,జుమ్మాయి 68(ఈ ముగ్గురు ఒకే కుటుంబం) బడనైని దేముడు40, ఎమల్లన్న52, సుడిపల్లి మల్లన్న65,కొండమ్మ55, జూకమలమ్మ50, చినమ్మి68, జన్ని.కొత్తమ్మ 65,పండన్న45, అకొండన్న50, చిలకమ్మ52, జూసన్యాసి 40, చంద్రమ్మ40, అప్పన్న48,మజ్జి.పొట్టన్న52, లచ్చన్న52, చంద్రమ్మ48,ఎకుమారి24, ప్రణీత 3,మజ్జి.మల్లన్న 52, ఎచిట్టిబాబు24, ఎపాప06, మచ్చన్న28, జన్ని.కొండమ్మ 50,కొత్తమ్మ 65, చిన్నయ్య 54, మల్లన్న45,జూ బుద్ధ 1 తదితరులు జ్వరం, తలబాద, నీళ్ళవిరోచనాలతో బాధపడు తున్నారు. గ్రామంలో ప్రజలు కలుషిత త్రాగునీటి ని త్రాగుతుండ డం కారణం. తక్షమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజల అనా రోగ్యాలు, ప్రాణాలు కాపాడాలని కోరడం జరుగుతున్నది.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



పరవాడ:పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాల వ్యవసాయ అధికారులు విస్తరణ అధికారులు శనివారము పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు అదిప్ రాజును కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మూడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ వివరములు ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతాంగానికి అవసరమయ్యే విత్తన ములు ఎరువులు ల పరిస్థితిని శాసన సభ్యులకు వివరించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ వ్యవసాయా ధికారి పోతల సత్యనారాయణ, సబ్బవరం ఏవో శ్రీదేవి, పెందుర్తి ఏవో టి .దుర్గాప్రసాద్ ,విస్తరణ అధికారులు వరలక్ష్మి, బాలరాజు, సంజీవ రావు, కృష్ణవేణి, అనకాపల్లి సాయిల్ కన్జర్వేషన్ సహాయ సంచాలకులు జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న జివియంసి చే ఉచితంగా మొక్కల పంపిణీ

విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన ఉదయం 9-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం వద్ద ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. నగరంలో పచ్చదనం పెంపొందించడం ద్వారా వాయు కాలుష్యం నిర్మూలించడానికి, మరియు పెరుగుతున్న భూ తాపాన్ని తగ్గించడానికి మొక్కలు పెంచడం ఎంతో దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు. కావున ఆసక్తి గలవారు ఉచితంగా మొక్కలను తీసుకోగలరని తెలిపారు. పర్యావరణ హితం కోసం చేసే ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి పండుగ మహోత్సవము గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక : గాజువాక 50వవార్డు వాంబేకాలనీ మహిళా సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మవారి పండుగ మహోత్సవములు నేడు (ఆదివారం) నుండి ఈనెల నాలుగవ తారీఖు వరకు (మంగళవారం) పండుగలు జరుగును. ఈ పండుగ సందర్భంగా మన గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా గోడ పత్రికను శనివారం శాసనసభ్యులు ఆఫీసులో విడుదల చేయడం అయినది. నాగిరెడ్డి మాట్లా డుతూ ఇటువంటి పూజా కార్యక్రమం నిర్వహిం చడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ పార్టీ జిల్లా నాయకులు దొడ్డి రమణ, మంత్రి మంజుల, మర్దిపూడి పరదేశి, పిట్ట ప్రకాష్, బొచ్చుల త్రిమూర్తులు, ఆనంద్, రొయ్యి విశ్వనాథ్, నూకరాజు, పల్లా పెంటారావు, శంకరరావు, పూడి శాంతి, పప్పు పుష్ప, స్వాతి, రావణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ మరింత ప్రాచుర్యం కల్పించాలి
### - ప్రభుత్వ తగినంత సహకరించాలి
### - భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనర్ వేణుగోపాల్



కంచరపాలెం : మార్షల్ ఆర్ట్స్‌కు మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనర్ దాసరి వేణుగోపాల్ అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. టైగర్స్ కిక్ బాక్సింగ్ కౌన్సిల్, అఖిల భారత ఎన్‌సెంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా జివియంసి ఆధ్వర్యంలో ఆర్‌పి.పేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిక్ బాక్సింగ్, కరాటే క్రీడలకు రోజు రోజుకి ఆదరణ పెరుగు తోందన్నారు. ఈ క్రీడలకు ప్రభుత్వం మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం వుందన్నారు. విద్యార్థులకు జివియంసి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ట్రైనర్ కిక్ బాక్సింగ్ కౌన్సిల్ స్టేట్ అధ్యక్షుడు గుండి జానకిరాము మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి దోహదపడతాయన్నారు. కరాటే & కిక్ బాక్సింగ్ వంటి క్రీడలు ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ పాఠశాలలో కిక్ బాక్సింగ్, కరాటే వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన జివియంసి కమిషనర్ హరినారాయణన్, స్పోర్ట్స్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం గుడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, రోటిలు పంపిణీ చేశారు.

## విజయోత్సవ ర్యాలీ
### అధీప్ అభినందనసభను విజయవంతం చేయండి
#### కార్యకర్తలు, నాయకులకు పైలా పిలుపు



పరవాడ: మండలకేంద్రమైనపరవాడలో జరిగేవిజయోత్సవర్యాలీ మరియు స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజు అభినందన సభనువిజయవంతము చేయా లనీ రాష్ట్రవైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసు రావు కోరారు. శనివారముఅయన విజయ భాను ప్రతినిధితో మాట్లడుతూ నేడు సాయంత్రం 4 గంటలకు పెందుర్తి శాసనసభ సభ్యులు అన్నంరెడ్డి ఆదీప్ రాజ్ పరవాడ విచ్చేస్తున్న సందర్భంగా ఘనస్వాగతం పలికాలి అనీఅదే విదంగాపరవాడ లో విజయోత్సవ ర్యాలీ మరియు సన్మాన సభనుజయప్రదంచేయాలనీ కోరారు.ఈ విజయోత్సవ ర్యాలీ పరవాడ బిసికోలనీలో గల బండారురామారావు ఇంటిదగ్గర నుండి ప్రారంభము అవుతుందనీ అన్నారు. ఈ విజయోత్సవర్యాలీని, సన్మానాసభ కు మండలంలో గల వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన ఈకార్యక్రమాన్ని విజయవంతము చేయాలని ఆయన కోరారు.



**భారతదేశ చరిత్రలో తొలిసారి ఒక మహిళ చేతిలో దేశ ఆర్థిక వ్యవస్థను పెట్టి మహిళల పట్ల తమకున్న నమ్మకాన్ని గౌరవాన్ని చాటుకున్న భాజపా మోదీజీ అందుకు గాను ఆర్థిక శాఖ కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి మహిళ అయిన నిర్మలా సీతారామన్‌కి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నామని విశాఖపట్నం మహిళ మోర్చ తరపున వర్రె లలిత, మహిళా మోర్చ అధ్యక్షురాలు కె.సుహాసిని, ఆనంది, కె.ప్రశాంతి, మంజుల, దంతేశ్వరి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**


## హౌసింగ్ కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

విశాఖపట్నం : హౌసింగ్ కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటన సందర్భంగా నాలుగవ జోన్ 34వ వార్డు శివశంకర రజక కాలనీని ం సందర్శించారు. కాలనీ అంతా చెత్త, చెదారాలు, పనికి రాని వస్తువులతో నిండి దోమల ఉత్పత్తికి, ఇల్లు, ఇంటి పరిసరాలు ఇంత చెత్తగా ఉంటే వ్యాధులు రాకుండా ఉంటాయా అని ప్రశ్నించారు. తక్షణం ఇల్లు, ఇంటి పరిసరాలలోని చెత్త, పనికిరాని వస్తువులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాలనీ అధ్యక్షుని పిలచి పరిసరాలు పరిశుభ్రపరచాలని లేకుంటే వాటర్ కనెక్షన్, మురుగునీటి కనెక్షన్ కట్‌చేస్తామని హెచ్చరించారు. మురుగు ప్రవహించేలా చూడాలని పేర్కొన్నారు. కాలనీ కి చెందిన రెండు బ్లాకుల మధ్య చెత్త, చెదారం, మురుగుతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వివరించగా తక్షణం చర్యలు తీసుకోంటామని వెల్లడించారు. గ్రీన్ బెల్ట్‌లో అనధికార ఆక్రమణలు గమనించి ఎటువంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చూడాలని ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, జోనల్ కమిషనర్ రమణమూర్తిని ఆదేశించారు. యుజిడి లైన్లు వేయాలని, బ్రీడింగ్ పాయింట్స్ లేకుండా చూడాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏసిపి రామలింగేశ్వరరెడ్డి, ఏ.యం.ఓ.హెచ్ రాజేష్, ఇఇ నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏయూసెట్ ధ్రువపత్రాల పరిశీలన వాయిదా

మాచవరం : విజయవాడ నగరం మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 2వ తేదీన సివిల్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహిస్తున్నందున అదే రోజు చేపట్టే ఏయూసెట్/ఏయూఈఈటీ-2019 ధ్రువపత్రాల పరిశీలనను 3వ తేదీకి వాయిదా వేసినట్లు హెల్ప్ లైన్ సెంటర్ అధికారి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల నుంచి ధ్రువ పత్రాల పరిశీలన నిమిత్తం ఈ నెల 2వ తేదీన హాజరయ్యే విద్యార్థులు 3వ తేదీ హాజరు కావలసిందిగా ఆయన కోరారు. 3వ తేదీన హాజరయ్యే విద్యార్థులు యధావిధిగా అదే రోజు హాజరవ్వాలన్నారు. ధ్రువ పత్రాల పరిశీలకు హాజరయ్యే విద్యార్థులు డిగ్రీ ఉత్తీర్ణులైన అన్ని సెమిస్టర్ల మార్కుల మెమోలు, ప్రొవిజనల్, టీసీ వెంట తీసుకురావాలన్నారు. ధ్రువ పత్రాల పరిశీలన కోసం నిర్ణయించిన రుసుం ఆన్‌లైన్ ద్వారా, హెల్ప్ లైన్ సెంటర్‌లో చెల్లించాలన్నారు.

## అపరిశుభ్రతకు తావు లేకుండా పారిశుద్ధ్యం నిర్వహించండి



విశాఖపట్నం : రెండవ జోన్ 8వ వార్డుల్లో అపరిశుభ్రతకు తావులేకుండా పారిశుద్ధ్యం నిర్వహించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా 2వ జోన్ 8వ వార్డులో శనివారం ఆయన పర్యటించి పలు సూచనలు చేశారు. డెంగ్యూ కేసు నమోదైన నిఖిల్స్ పౌర డైన్ అపార్టుమెంట్‌నుసందర్శించి వివరాలు తెలుసుకొన్నారు. అపార్టుమెంట్స్‌ను మధ్యలోని ఖాళీ స్థలంలో చెత్తాచెదారంతో నిండి దోమలకు, ఆలవాలంగా ఉండడంతో వెంటనే చెత్తా చెదారమును తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అపార్టుమెంట్ వాసులకు నోటీసు జారీ చేసి ఒక్కో అపార్టుమెంట్ వాసినుండి రూ.500/- జరిమానా వసూలు చేయాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. స్పందించకపోతే వాటర్ కనెక్షన్, యుజిడి కనెక్షన్ కట్ చేయాలని పేర్కొన్నారు. వెంకోజి పాలెంలో రోడ్డు సైడ్ పార్లర్ నిర్వహిస్తూ అపారిశుద్ధ్యానికి దోహదపడుతున్న వ్యక్తికి రూ.2,000/-లు జరిమానా విధించారు. ఓపెన్ పోగులు, ఓపెన్ యూరినేషన్ పాయింట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డంపర్ బిన్లు క్రింద పరిసరాలలో చెత్తను తొలగించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవిందను సూచించారు. వివిధ అపార్టుమెంట్లలో తడి- పొడి చెత్త విభజనను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వెంకోజిపాలెం కాలనీలో నిర్మాణంలో ఉన్న కాలువను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎసిపి నాయుడును ఆదేశించారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ శ్రీనివాస్, ఇ.ఇ. వెంకటి, ఎసిపి నాయుడు, బయాలజిస్ట్ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.టి.ఎం.లలో మోసగించే ఘరానా దొంగ అరెస్టు

## జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్



విజయనగరం: జిల్లా వ్యాప్తంగా పలు ఎ.టి.ఎం.లలో నగదు తీసేందుకు వచ్చే వృద్ధులు, లావాదేవీలు చేయడం అవగాహన లేని వ్యక్తులను మోసగించే ఘరానా దొంగను అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ శనివారం తెలిపారు. విజయనగరం సిసిఎస్ పోలీసు స్టేషనుల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు, అరెస్టుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. విజయనగరం జిల్లాదత్తిరాజేరు మండలం, కన్నాం గ్రామానికి చెందిన చలుమూరి వెంకట భాస్కరరావు అనే వ్యక్తి జిల్లాలోని వివిధ ఎ.టి.ఎం.ల వద్ద మాటు వేసి, నగదు తీసేందుకు వచ్చే వృద్ధులు, చదువుకోలేని వ్యక్తులును లక్ష్యంగా చేసుకొని, వారి తరుపున ఎ.టి.ఎం.లో నగదు తీసినట్లుగా నటించి, వారి పిన్ నంబరు తెలుసుకొని, ఎ.టి.ఎం. పనిచేయడం లేనట్లుగా ఖాతాదారులను నమ్మించి, తిరిగి ఎ.టి.ఎం. కార్డును వారికి ఇచ్చినపుడు వారి అసలు ఎ.టి.ఎం.కు బదులుగా తన వద్దగల వేరే, పని చేయని ఎ.టి.ఎం. కార్డును వారికి ఇచ్చి, అక్కడ నుండి మెల్లగా జారుకొనేవాడు. అనంతరం, వేరే ఎ.టి.ఎం.కు వెళ్ళి ఖాతాదారుల అసలు ఎ.టి.ఎం.ను, వారు చెప్పిన పిన్ నంబరు సహాయంతో వారి ఖాతాల్లోని నగదును కొల్లగొట్టేవాడని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ తరహా దొంగతనాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా నమోదు కావడంతో జిల్లా పోలీసు యంత్రాంగంను అప్రమత్తం చేసినట్లు, పలు ఎ.టి.ఎం.ల వద్ద నిఘా ఏర్పాటు చేయడం, కేసుల్లోని సిసి కెమెరా ఫుటేజులను పరిశీలించి, నిందితుడిని గుర్తించామన్నారు. ఈ కేసులో సిసిఎస్ పోలీసులు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. తే. 31॥05॥2019 ది సాయంత్రం విజయనగరం పట్టణంలోని స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ ఎ.టి.ఎం. వద్ద సిసిఎస్ సిఐ డి. లక్ష్మణరావు మిగిలిన పోలీసు సిబ్బందిమాటు వేసి, నిందితుడు చలుమూరి వెంకట భాస్కరరావును అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి రూ॥39వేలునగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. అనంతరం, చలుమూరి వెంకట భాస్కరరావును సిసిఎస్ క్రైం పోలీసువిచారణ చేయగా జిల్లా వ్యాప్తంగా సాలూరు పట్టణంలో రెండు, గరివిడిలో ఒకటి, నెల్లిమర్లలో రెండు, విజయనగరం 1వ పట్టణంలో ఒకటి, విజయనగరం 2వ పట్టణంలో ఒకటి, రాజాంలలో రెండు, కొత్తవలసలో మూడు, పూసపాటిరేగలో ఒకటి, ఎస్. కోటలో ఒక నేరంకు (14 నేరాలకు) పాల్పడినట్లుగా అంగీకరించాడన్నారు. ఈకేసుల్లో దర్యాప్తును ముమ్మరం చేసిన సిసిఎస్ పోలీసులు రూ॥ 4.55 లక్షలను నిందితుడి నుండి రికవరీ చేసారన్నారు. ఈ కేసులను ఛేధించుటలో సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, సిఐలు డి. లక్ష్మణరావు, పి. శోభన్‌బాబు,సిసిఎస్ ఎస్ఐ ఐ. సన్యాసిరావు, సాలూరు పట్టణ సిఐ శ్రీనివాసరావు, హెచ్‌సిలు జి. మహేశ్వరరావు, పి. జగన్మోహనరావు, కానిస్టేబుళ్ళు టి. శ్రీనివాసరావు, ఎం. వాసులకు ప్రోత్సాహక నగదు బహుమతులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అందజేసారు.అపరిచిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలిబ్యాంకు అధికారులమని, బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని ఫోనులు చేసి బ్యాంకు అకౌంట్, ఎటిఎంవివరాలు, ఆధార్ వివరాలు, పాన్ వివరాలు, పిన్ నంబర్లును అడిగిన వారికి ఎట్టి పరిస్థితుల్లోను ఎవ్వరూ వివరాలుచెప్పవద్దన్నారు. బ్యాంకు అధికారులు ఎవ్వరూ, ఎప్పుడూ ఇటువంటి వివరాలును అడగరన్నారు. అపరిచిత వ్యక్తులకు ఎటిఎంల పిన్ నంబర్లు చెప్పవద్దని, వారి సహాయంతో నగదు ట్రాన్సాక్షన్స్ చేసి మోసపోవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఒకవేళ ఎవరి సహాయంతోనైనా ఎటిఎంల్లో నగదు తీసుకున్నట్లయితే వారు తిరిగి ఎటిఎం ఇచ్చే సమయంలో తమ ఎటిఎంను ఒకసారి సరి చూసుకోవాలన్నారు. అవగాహన లేని కారణంగా ఆన్‌లైను మోసాలు జరుగుతున్నాయన్నారు.

లాటరీలు వచ్చాయని, ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసగించే వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, విజయనగరం డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, ఎస్బీడిఎస్పీ సి.ఎం. నాయుడు, సిఐలు డి. లక్ష్మణరావు, ఎర్రంనాయుడు, శ్రీహరిరాజు, శోభన్‌బాబు, ఎస్ఐలు శ్రీనివాసరావు, సన్యాసిరావు , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏళ్ళు వచ్చినా ఊరు మారలేదు : లోక్‌సత్తా విమర్శ

విజయనగరం: జిల్లా కు వయసు పెరుగుతుందని కానీ, అభివృద్ధి చెందడం లేదని 40 ఏళ్ళుగా ఇలానే వుందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం జ్యోతిభావుపులే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తూ పై విధంగా ఆయన వ్యాఖ్యానించారు.

జిల్లా చిత్రపుటల్లో రాజకీయంగా కీర్తకిరీటాలున్నాయని, గడచిన రెండు దశాబ్దాలుగా దీర్ఘకాలిక ప్రణాళికలు లేని నేతలవల్ల అన్నిరంగాల్లో జిల్లా వెనకబడిందని అన్నారు. తలసరి ఆదాయం, సంస్థల ఉత్పత్తిలో వెనుకబడే ఉందని, ముఖ్యంగా విద్యా, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అత్యంతవెనుకబడిన జిల్లాగా పేరుందని అన్నారు. 12 అసంబ్లీ నియోజకవర్గాలు 9 అవడంఅంటే మూడు నియోజకవర్గాల ప్రజలు జిల్లాను వదిలి వలసవెళ్ళడం అన్నారు. 34 మండలాల్లో కేవలం 3 మండలాల్లోనే డిగ్రీ కళాశాలున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో నేటికీ శిశుమరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ రక్తహీనతతో మరణిస్తున్నారని అన్నారు. మూతపడిన ఫ్యాక్టరీలు తెరిపించి నిరుద్యోగ సమస్య తీర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజారావు, భూషణం, శ్రీను, ఆదిరాజు, పిఎల్ఎన్.రాజు, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు గురుప్రసాద్, మజ్జికాంతారావు, రమేశ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్వత కు ప్రత్యేక అభినందనలు తెలిపిన దేవస్థానం చైర్మెన్

అన్నవరం....తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ మరియు పిఠాపురం ఎమ్మెల్యే పెండెం.దొరబాబును అన్నవరం దేవస్థానం చైర్మెన్ ఐవి.రోహిత్ శనివారము మర్యాద పూర్వకముగా కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.



## జోన్ 1 అధికారులతో ముత్తంశెట్టి సమీక్ష



మధురవాడ, మహా విశాఖ అయిదవ వార్డు పరిధిలో మీదిలాపురి వుడా కాలనీలో గల ఎస్.ఆర్.ఆర్ కళ్యాణం మండపంలో శనివారం సాయంత్రం భీమిలి ఎమ్మెల్యే మొత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాలుగు ఐదు ఆరు వార్డులో ఉన్న స్థానిక సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక గ్రామాలలో కాలనీలలో ఉన్నటువంటి స్థానిక నాయకులు ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే తక్షణం వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అని అన్నారు. వారంలో మూడు రోజులు వార్డుల వారీగా పర్యటన ఉంటుందని ప్రతి వారం సోమవారం ఐదవ వార్డ్, లక్ష్మీవారం నాల్గో వార్డు, శుక్రవారం ఆరో వార్డు జోన్1 కమిషనర్ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు పర్యటన చేసి ఆయా వార్డుల్లో ఆయా స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుంటారు అని, తదనుగుణంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంలో జీ.వీ.ఎం.సీ. జోన్ 1 కమిషనర్ దుర్గాప్రసాదరావు హాజరై స్థానిక సమస్యలు పై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ ఇంజనీర్ మరియన్న, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి. డి ఈ దిలీప్ కుమార్. హౌసింగ్ అధికారులు సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం : కొయ్య ప్రసాద్ రెడ్డి



విశాఖపట్నం : టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ భూ ఆక్రమణలపై విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారమిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో విశాఖలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒలంపిక్స్‌లో అబద్ధాల పోటీ పెడితే.. మాజీ సీఎం చంద్రబాబుకే అన్ని పతకాలు దక్కుతాయన్నారు. జీవీఎంసీ, వుడా కేంద్రంగా టీడీపీ నేతలు జరిపిన అక్రమాల్లో త్వరలోనే అసలు సూత్రధారులను బయటకు తీయడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా గ్రామ వాలంటీర్ల నియామకాలు జరుగుతాయని సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పారన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు

## టీకాల భద్రతలో శీతలీకరణ ముఖ్యం

వనపర్తి : టీకాల భద్రతలో శీతలీకరణ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జి ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, పీప్మీ యూనిట్లలోని ఫార్మాసిస్టులు, స్టాఫ్‌నర్సులు, ఆరోగ్య పర్యవేక్షకులకు రెండోరోజు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన టీకాల శీతలచక్ర నిర్వహణ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సరైన సమయంలో, సరైన మోతాదులో, సరైన స్థలంలో సరైన లబ్ధిదారులకు టీకాలను అందించాలన్నారు. అన్ని గ్రామాల్లోని టీకాల శీతలచక్ర కేంద్రాల వద్ద ఆరోగ్య కార్యకర్తలు టీకాల నివేదికలను నిర్వహిం చాలన్నారు. టీకా పొందిన లబ్ధిదారుల జాబితాను నిర్వహించా లన్నారు. టీకాలు వేసే సమయానికి గైర్హాజరైన లబ్ధిదారుల పేర్లను డ్యూ జాబితాలో చేర్చి టీకాలు వేయించుకునేందుకు హాజరయ్యేలా చూడాలన్నారు.

## వైఎస్సార్ పింఛన్లు పంపిణీ



రావులపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రతిష్టాత్మకంగా తీసుకొని నెరవేరుస్తూ వస్తున్న ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఎమ్‌పిపి కోట చెల్లయ్య అన్నారు. శనివారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్ లు పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు అందిస్తామని తెలిపారు.

అనంతరం అర్హులకు పించన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసిలు కర్రి వీరెడ్డి, బొక్కా ప్రసాద్, కొండేపూడి రామకృష్ణ, జవ్వాది రవిబాబు, మాజీ వార్డు సభ్యులు గొలుగూరి మునిరెడ్డి, మల్లిడి తిరపారెడ్డి, ఆకుల అనంతలక్ష్మి, టి.వి. రెడ్డి, ద్వారంపూడి సుధాకరరెడ్డి, వరగోగుల వెంకటేశ్వరరావు, కొవ్వూరి సుధాకరరెడ్డి, కార్యదర్శి ఎల్ దుర్గా ప్రసాద్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక విధానంతో విద్యాబోధన

### ఇ. సత్యానంద కుమార్



డాబాగార్డెన్స్: విశాఖ నగరంలో వినూత్న విద్యా విధానంలో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులగా తీర్చిదిద్దుతున్న ఏకైక విద్య రీసెర్చ్ అకాడమీ అయిన సాధన అకాడమీ రూపొందించి అభివృద్ధి పరిచిన విస్డం వీల్స్ విద్యాబోధనా విధానమును ప్లే స్కూల్లో అడ్మిషన్స్ తీసుకున్న వారికి ఉచితంగా అందజేయాలనే ఉద్దేశంతో 2019 -2020 విద్యా సంవత్సరమునకు ప్రణాళిక రూపొందించినట్లు సంస్థ చైర్మన్ ఈ. సత్యానంద కుమార్ శనివారం స్కూల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ నూతన ఆవిష్కరణ మనదేశ విద్యారంగంలో మొట్టమొదటిసారిగా రూపొందించిన ఘనత సాధన అకాడమీ వారి సొంతమని, ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు కారణమని తెలిపారు. పిల్లలు ఈ విజ్ఞాన వినోద బోధన విధానం ద్వారా సులభంగా పాఠాలు నేర్చుకొని సులభంగా గుర్తు పెట్టుకొని మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. ఈ విధానం ద్వారా చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం సులభంగా అభ్యసించగలరని ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ విస్డం వీల్స్ అనే అధునాతన పరిజ్ఞానాన్ని ప్లే స్కూల్ విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు శివాజీపార్క్ పార్క్ రోడ్డు లోని సాధన అకాడమిని సంప్రదించాలన్నారు. 08 91 2573544, 8500786777 నెంబర్లలో పూర్తి విషయాలను తెలుసుకోవచ్చు అని ఆయన తెలిపారు.

## తాగునీటి ఏద్దడి లేకుండా అవసరం అయిన చోట్ల చేతి పంపుల నిర్మాణం

### ఎంపీపీ వెంకట పద్మవతి



యలమంచిలి : ఈ వెసవిలో మండలంలో పలు గ్రామంలో మంచి నీటి ఎద్దడి ప్రజలు ఎదురుకుంటున్నారని దిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట్ల చేతి పంపుల ద్వారా మంచి నీటిని అందంచిందుకు ప్రయత్నలు చేస్తున్నామని మండల అధ్యక్షురాలు కొలుకులూరి వెంకట పద్మవతి అన్నారు. శనివారం నాడు స్థానిక మండల కార్యలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వెంకట పద్మవతి మాట్లాడుతూ గత నాలుగునర సంవత్సారాల నుండి మండలంలోని ప్రజలకు నిత్యవసర సదుపాలయలోను మౌలిక సదుపాయల విషయంలోను, సంక్షేమ పధకారలు అమలు విషయంలో పార్టీలకు అతీతంగా ఎవరికి ఇబ్బంది లేకుండా అందజేశామని ఇప్పుటికి ఎవరి ఎసమస్య వచ్చిన అదుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నామని మాకు గత ప్రభుత్వం అన్ని విధాల సహకరించి ప్రజలకు సేవచేసే అవకాసం కల్పించిదని ఇప్పుడు వచ్చి కొత్త ప్రభుత్వం కూడా సహకరిస్తే ప్రజలకు సేవచేయడానికి సిద్ధంగా ఉనామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సేఖల నుండి చేసిన అభివృద్ధి చేయలసినలపై అయ శేఖల నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల అభివృద్ధి అధికారి సుభాషిని అధ్యక్షత వహించగా, మండల రెవెన్యూ అధికారి రాజలక్ష్మి, అత్మ ఛైర్మన్ కొలుకులూరి విజయ్‌బాబు, వైస్.ఎంపి.పి గొనా భత్తుల నాగేశ్వరరావు, ఎంపిటిసిలు రాజు, సత్యవతి, ఉషా, రెవెన్యూ, విద్యాశాఖ, ఐ.సి.డి.ఎస్,, ఆర్.డబ్లూ.ఎస్,, ఆర్ అండ్ బి, ఇరిగెషన్, వ్యవసాయ, ఆరోగ్య, ఆర్.టి.సి., ఎన్.ఆర్.జి.ఎస్., తదితర శాఖల అధికారలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆనంద వేదికలో నిర్మలాకుమారి



రావులపాలెం : గత 5 రోజులుగా గుంటూరు నాగార్జున విశ్వ విద్యాలయంలో ''ఆనంద వేదిక'' శిక్షణా కార్యక్రమం నిర్వహించారని, ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లాలో ఎంపిక కాబడి అనేక అంశాలు తెలుసుకున్నామని నిర్మల కుమారి తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థుల్లో ''బడి పరివర్తన'', వంటి అనేక అంశాలపై దృష్టి సారించి సమర్థవంతమైన విద్యార్థుల్ని తయారుచేసి, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బొదించవలసిన వాటిపై అవగాహన కల్పించారని, ఈ ఆనంద వేదికకు జిల్లా నుండి తాను ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తాను రూపొందించిన కృత్యాలకు మంచి స్పందన వచ్చిందని, ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర విద్యా పరిశోధనా కన్వీనర్ అల్లం సత్యనా రాయణ పాల్గొని శిక్షణ నిచ్చారని తెలిపారు. పాఠశాల ప్రారంభంలో హేపీ కరిక్యులమ్‌ను విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాను నేర్చుకున్న ఈ శిక్షణను మండల స్థాయి విషయ నిపుణులకు (ఎమ్ఆర్‌పి) తెలియజేస్తానని ఆమె తలిపారు.

## ఈనెల 7 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ఆదిలాబాద్ : జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయని జిల్లా మాధ్యమిక విద్యాధికారి ఆర్.దస్రునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు, రెండో సంవత్సరం విద్యార్థులకు 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఉంటాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పది కేంద్రాలు ఏర్పాటుచేశామని, ప్రథమ విద్యా ర్థులు 2785మంది, ద్వితీయ సంవత్సరం వారు 1806మంది పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విష యాన్ని గమనించి గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# మన గుహలు..పర్యాటక ప్రాంతాలు



గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి, మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. ఈ వేసవి సెలవుల్లో వీలైతే ఓ రౌండేసి రండి..

తెలంగాణ రాష్ట్రంలో ప్రక ృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది. క ృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రక ృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆక ృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాక ృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .

ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం ద ృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు... పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి క ృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య క ృష్ణా నది పరవళ్లు తీసే ద ృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రక ృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.

# మరుగుదొడ్డి నీళ్లతో ఇడ్లీ చట్నీ!

## నల్లా నీటిని వాడుతున్న వీధి వ్యాపారి!

ముంబయి: చిరు వ్యాపారులు కలుషిత నీటితో తినుబండారాలు తయారు చేసి వినియోగదారులకు విక్రయిస్తున్న ఘటనలు గతంలో అనేకం ఉన్నాయి. నల్లా నీటిలో ఐస్ కలిపి సోడా తయారు చేయడం, ఆకు కూరలు తాజాగా ఉండేందుకు పరిశు భ్రంగా లేని నీరు చల్లడం, కల్తీ పాలతో టీ తయారు చేసి విక్రయిస్తున్న ఘటనలు చాలా వెలుగు చూశాయి. వీటికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు అలాంటి వీడియోనే మరొకటి బయటికొచ్చింది. ఓ ఇడ్లీ వ్యాపారి పచ్చడిలో నీళ్లు కలిపేందుకు బాత్రూంలో నీళ్లు పట్టుకొని రావడం విస్మయానికి గురి చేస్తోంది.

ఇడ్లీలు అమ్ముకొనే ముంబయికి చెందిన చిరు వ్యాపారి బోరివాలీ రైల్వేస్టేషన్ సమీపంలో తన బండి పెట్టుకొని ఉన్నాడు. ఆ రైల్వేస్టేషన్‌లోని మరుగుదొడ్లో నల్లా నీటిని నింపడం వీడియోలో కనిపించింది. వీడియో తీస్తున్నట్లు గుర్తించిన ఆ వ్యాపారి నీళ్లు పారబోసి ఖాళీ డబ్బాను తీసుకొని తన ఇడ్లీ బండి వద్దకు చేరుకున్నాడు. అయితే ఈ వీడియో సరిగ్గా ఏ సమయంలో, ఎప్పుడు తీశారనే విషయంపై స్పష్టత లేదు. దీనిపై స్పందించిన ఆహార నియంత్రణ శాఖ అధికారులు విచారణకు ఆదేశించారు.



"ఈ వీడియో మా ద ృష్టికి వచ్చింది. దీనిపై మేం విచారణ చేపడతాం. అలాగే ఇతర చిరు వ్యాపారులపైనా నిఘా పెడతాం. ఇలాంటి నీటిని వినియోగించడం అనారోగ్యకరం. ఈ వీడియోలో కనిపించిన వ్యక్తి ఆచూకీ లభిస్తే అతని లైసెన్స్ పరిశీలిస్తాం. ఇలాంటి ఆహారం అతని వద్ద ఉంటే తగిన చర్యలు తీసుకుంటాం." అని ఆహార నియంత్రణశాఖ అధికారి శైలేశ్ అథావే అన్నారు.

# చిత్రభాను

# దొరసాని రాజసం



దివి నుంచి భువికి దిగివచ్చిన అపురూప సౌందర్యవతి ఆ దొరసాని. కల్లాకపటం ఎరుగని స్వచ్ఛమైన మనసుకు ప్రతిరూపం రాజు. అందాలభరిణె దొరసాని అంటే రాజుకు అంతులేని ఆరాధన. కాలం యవనికపై అంతరాలదొంతరల నడుమ సాగిన వీరిద్దరి ప్రణయగాథే దొరసాని. అనంద్ దేవరకొండ, శివాత్మిక జంటగా నటిస్తున్నారు. కెవీఆర్ మహేంద్ర దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్, బిగ్‌బెన్ సినిమాస్ పతాకాలపై మధుర శ్రీధర్‌రెడ్డి, యష్‌రంగినేని నిర్మిస్తున్నారు. గురువారం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతంలో 80వ దశకం నేపథ్యంలో జరిగే కథ ఇది. దొరసాని, రాజుల పవిత్ర ప్రేమకు ద ృశ్యరూపంలా ఉంటుంది. దొరసాని రాజసం, రాజు కళ్లలోని ఆరాధన ఈ ప్రేమకథలోని వైరుధ్యాన్ని చూపిస్తుంది. నాటి కాలాన్ని ప్రతిబింబిస్తూ కథాగమనం సహజంగా సాగుతుంది అని చిత్ర బ ృందం తెలిపింది. ఈ ఫస్ట్‌లుక్ సోషల్‌మీడియాలో అందరి ద ృష్టిని ఆకట్టుకుంటున్నది. ఈ చిత్ర టీజర్‌ను ఈ నెల 6న విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సన్ని కూరపాటి, ఎడిటర్: నవీన్‌నూలి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి, నిర్మాతలు: మధుర శ్రీధర్‌రెడ్డి, యశ్ రంగినేని, రచన-దర్శకత్వం: కేవీఆర్ మహేంద్ర.

# నాలుగేళ్ల తర్వాత..

నిఖిల్ కథానాయకుడిగా నటింటిచిన చిత్రం కార్తికేయ. దాదాపు నాలుగేళ్ల క్రితం రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీనికి కొనసాగింపుగా కార్తికేయ-2 పేరుతో ఓ చిత్రాన్ని తెరపైకి తీసుకురాబోతున్నారు. నిఖిల్ కథానాయకుడిగా నటించనున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీ.జి.విశ్వప్రసాద్ నిర్మించనున్నారు. హీరో నిఖిల్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా చిత్ర బ ృందం సీక్వెల్‌ను త్వరలో ప్రారంభించబోతున్నట్లు వెల్లడించింది. సుబ్రహ్మణ్యస్వామి గుడి రహస్యాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిఖిల్, నా కాంబినేషన్‌లో వచ్చిన కార్తికేయ విజయం సాధించడంతో దానికి సీక్వెల్‌గా తెరకెక్కనున్న చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. వాటికి ఏమాత్రం తీసిపోని స్థాయిలో సినిమా వుంటుంది. కథ, కథనాలు గత చిత్రానికి భిన్నంగా



సాగుతాయి. త్వరలోనే ప్రారంభం కానుంది అన్నారు. చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు. సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత: , వివేక్ కూచిభోట్ల, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: చందూ మొండేటి.

# తీపి గుర్తుగా మిగిలిపోతుంది


ఏ నమ్మకంతో అయితే మహర్షి సినిమాను మొదలుపెట్టామో ఆ నమ్మకాన్ని తెలుగు ప్రేక్షకులు నిజం చేశారు. విజయంతో పాటు వారు మాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం అని అన్నారు వంశీపైడిపల్లి. ఆయన దర్శకత్వం వహించిన చిత్రం మహర్షి. మహేష్‌బాబు కథానాయకుడిగా నటించారు. దిల్‌రాజు, అశ్వనీదత్, పీవీపీ ఈ చిత్రాన్ని నిర్మించారు. సినిమా నాలుగోవారంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు వంశీపైడిపల్లి మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లినా మాకో మంచి గుర్తింపును తీసుకొచ్చారని రైతులంతా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతులను మర్చిపోతే మనల్ని మనం మర్చిపోయినట్లేనని ఈ సినిమాలో చూపించాం. సమాజాన్ని ప్రభావితం చేయడమే కాకుండా చాలా మందిలో ఈ సినిమా స్ఫూర్తినింపింది. కొన్ని సినిమాలు జీవితంలో తీపి గుర్తులుగా మిగిలిపోతాయి. ఇది అలాంటి సినిమానే. మంచి వసూళ్లతో పాటు మా అందరికి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. విహారయాత్రను ముగించుకొని వచ్చిన తర్వాత తదుపరి సినిమా వివరాల్ని వెల్లడిస్తాను అనితెలిపారు. దిల్‌రాజు



మాట్లాడుతూ మూడు వారాలు పూర్తిచేసుకొని నాలుగో వారంలోకి అడుగుపెట్టాం. దర్శకుడు వంశీ చెప్పిన కథ నచ్చే మరో రెండు పెద్ద సంస్థలతో కలిసి ఈ సినిమాను నిర్మించాను. డబ్బుతో పాటు మాకు మంచి పేరును తీసుకొచ్చిన సినిమా ఇది. రైతులు, వ్యవసాయం గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా చేసిన సినిమా ఇదని ప్రశంసిస్తున్నారు. మహేష్‌బాబు కెరీర్‌లోనే అత్యధిక షేర్‌ను సాధించిన సినిమా ఇది. నైజాంలో త్వరలో ముప్పై కోట్ల షేర్‌ను టచ్ చేయనున్నాం. త్వరలో వంశీతో మా బ్యానర్‌లో మరో సినిమా చేస్తాం అని తెలిపారు.

# మేకప్ లేకుండా కాజల్.. ఫొటోలు వైరల్

సినీ పరిశ్రమ.. అది ఓ రంగుల ప్రపంచం. ముఖానికి రంగు, మనసుకు ముసుగు వేసుకుని నలుగురికి వినోదం పంచడమే ఇక్కడి వారి లక్ష్యం. అలా విభిన్నమైన పాత్రలతో శభాష్ అనిపించుకున్న నటీమణులు ఎందరో.. అయితే ఈ ముద్దుగుమ్మలు ముఖానికి మేకప్ లేకుండా కెమెరా ముందుకు రావడం కష్టమే. పాత్రను బట్టి.. ముఖం రంగు, అందం మారాల్సిందే. మేకప్ లేని ముఖాన్ని చూపించే సాహసం నటీమణులు దాదాపు చేయరు. అలాంటిది తన అందం, అభినయంతో అగ్ర కథానాయికగా రాణిస్తున్న 'చందమామ' కాజల్ సహజంగా దిగిన ఫొటోల్ని సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఇవి



కాస్త సోషల్‌మీడియాలో సంచలనంగా మారాయి. ఆమె ధైర్యానికి నెటిజన్లు, పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించారు.

అందం అంటే మనల్ని మనం స్వీకరించుకోవడమని కాజల్ ఈ ఫొటోలకు క్యాప్షన్‌గా రాశారు. మేకప్ లేని ఫొటో షేర్ చేయడానికి ధైర్యం కావాలని ఆమె అన్నారు. మనం శారీరక ఆకర్షణకు క్రేజ్ ఉన్న ప్రపంచంలో జీవిస్తున్నామని చెప్పారు. అందం కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నామని, ఆ ఉత్పత్తులు మనల్ని అందంగా చూపిస్తున్నాయని అన్నారు. శరీరాకర్షణ ప్రతి చోటా ఉందని పేర్కొన్నారు. మనలోని భిన్నమైన వ్యక్తిని చూపించాలి అనుకోకుండా.. మనల్ని మనం సహజంగా స్వీకరించుకోవడం మొదలు పెట్టినప్పుడు నిజంగా ఆనందంగా ఉంటామని తెలిపారు. 'మేకప్ మనల్ని బాహ్యంగా అందంగా తయారు చేస్తుంది. అంతేకానీ మన వ్యక్తిత్వాన్ని, ఉనికిని మారుస్తుందా?మనల్ని మనం స్వీకరించడంలోనే నిజమైన ఆనందం ఉంది' అని కాజల్ పోస్ట్ చేశారు.



# గాజువాక అభివృద్ధి నాగిరెడ్డితోనే సాధ్యం

- సీఎం జగన్ ఆశయ సాధనలో భాగస్వాములవుతాం
- ఓటమితో కుంగిపోను.. ప్రజాసేవకే అంకితమౌతా
- నాగిరెడ్డిని అభినందిస్తున్న కేకే రాజు



విశాఖ సిటీ : పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక నియోజకవర్గ అభివృద్ధి నూతనంగా నియమితులైన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితోనే సాధ్యమని ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కేకే రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక సీతమ్మధార కేకే రాజు క్యాంప్ కార్యాలయంలో నాగిరెడ్డిని దుశ్శావలువ కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేకే రాజు మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పారిశ్రామికప్రాంతమైన గాజువాక ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదని, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో గాజువాక ఎమ్మెల్యేగా గెలుపొందిన తిప్పల నాగిరెడ్డితోనే పారిశ్రాకప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని కేకే రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. తాను విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల ఆశీస్సులతో గెలుపొందుతాం అనే తరుణంలో ప్రత్యర్థి కుటిల యత్నాలతో ఓటమి పాలయ్యానని ఆయన పేర్కొన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా మొక్కవోని దీక్షతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తూ అనునిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయగలనని కేకే రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకే రాజుతోపాటు వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బూత్‌స్థాయి పర్యటనలు చేపడతా**

రాష్ట్రంలో ప్రజారంజకమైన పాలన సాగించేందుకు రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కృషిలో భాగంగా ఉత్తర నియోజకవర్గంలోని అన్ని వార్డులలోని బూత్ స్థాయిలో పర్యటనలో చేసి స్థానిక సమస్యల తెలుసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటి నివారణ చర్యలు తీసుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని కేకే రాజు తెలియజేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి చేరువయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే రాబోవు గ్రేటర్ ఎన్నికలకు నియోజకవర్గంలో ఉన్న అన్ని వార్డులలోని పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# భారత వాయు మార్గంపై ఆంక్షలు ఎత్తివేత

దిల్లీ: బాలాకోట్ వైమానిక దాడుల అనంతరం భారత గగనతలంలోని వాయు మార్గాలపై విధించిన తాత్కాలిక ఆంక్షలను ఐఏఎఫ్ ఎత్తివేసింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఈ నిర్ణయం అమల్లోకి రావడం గమనార్హం. భారత గగన తలంలోని అన్ని వాయు మార్గాలపై 2019 ఫిబ్రవరి 27న ఐఏఎఫ్ విధించిన తాత్కాలిక ఆంక్షలను తొలగించాం అని ఐఏఎఫ్ అధికారిక ట్విటర్ ఖాతాలో వెల్లడించింది.

పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని జైషే ఉగ్ర స్థావరాల మీద భారత్‌కు చెందిన 12 మిరాజ్ 2000 యుద్ధ విమానాలు దాడి చేశాయి. ఆ మరసటి రోజే ఐఏఎఫ్ భారత గగన తలంలోని వాయు మార్గాల మీద తాత్కాలిక ఆంక్షలు విధించింది. మరోవైపు భారత్‌కు చెందిన కమర్షియల్ విమానాలు పాకిస్థాన్ గగనతలాన్ని వినియోగించకుండా విధించిన నిషేధాన్ని బుధవారం ఆ దేశం జూన్ 14 వరకు పొడిగించింది. దీంతో ఐరోపా నుంచి ఆగ్నేయాసియా దేశాల మధ్య నడిచే సర్వీసుల మీద తీవ్ర ప్రభావం పడనుంది.

# అప్పన్నకు దర్శించుకున్న ఎమ్మెల్యేముత్తంశెట్టశ్రీనివాసరావు

**జగన్ సీఎం గా విజయవంతంగా సుపరిపాలనఅందించాలని తొలిపావంచా వద్ద మొక్కు చెల్లింపు**



సింహాచలం :సింహగిరిపై వేంచేసి యున్న ఆంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ సింహాద్రి నాధున్ని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం నాడు వైసీపీ నాయకులుతో కలిసి స్వామివారిని దర్శించుకొని అంతరాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు . అనంతరం పార్టీ నాయకులూ కార్యకర్తలతో కలిసి కొండ ద్రిగువున అప్పన్న తొలిపావంచా వద్ద జగన్ సీఎం అయిన సంధర్భంగా 108 కొబ్బరికాయలమ్రొక్కును కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు .ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం ఆ అప్పన్న స్వామికి జగన్ సీఎం గా గెలిచినందుకు మరియు వచ్చే 5 ఏళ్ళు పాటు జగన్ సీఎంగా ఎటువంటి ఆటంకాలు లేకున్నా ప్రజలందరికీ సుపరిపాలన అందించాలని వర్షాలు భాగా పడి పంటలు బాగా పండి రైతులు ఏవన్మందీ ప్రజలు అయన పాలనలో సుఖంగా ఉండాలని అప్పన్నకి నాయకులు కోరికపై మ్రొక్కులు చెల్లించామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నడింపల్లి రామరాజు 72 వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు ,కర్రి సత్తిబాబు ,గంట్ల కిరణ్ ,వర్మా ,ఎర్ర వరంబాబు ,దాసరి కనకరాజు ఇతర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి

# ప్రభుత్వం తప్పక కృషి చేస్తుంది

- తీరప్రాంత పర్యాటకులకు మౌలిక వసతి కల్పిస్తున్నాం
- మీరిచ్చే సలహాలు, సూచనలు సీఎం, పీఎం దృష్టికి తీసుకువెళ్తా
- విశాఖ ట్రావెల్ అసోసియేషన్ సభ్యుల వినతి స్వీకరిస్తున్నా
- పర్యాటకరంగ అభివృద్ధిపై నాకు అవగాహన ఉంది
- పార్లమెంట్ సభ్యుడు ఎం.వి.వి. సత్యనారాయణ




విశాఖ సిటీ: పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి. వి. సత్యన్నారాయణ అన్నారు. శనివారం నగరంలో ఓ హెూటల్లో ట్రావల్స్ అసోసియేషన్ సభ్యులు యంపీ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన ముఖాముఖిలో విశాఖపట్నంతో పాటు తీర ప్రాంతంలోని పర్యాటక రంగ అభివ ృద్ధికి పర్యాటకులు మౌలిక వసతులు కల్పించాలని ట్రావెల్ అసోసియేషన్ యంపిని కోరారు. ఈ మేరకు యంపి స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ద ృష్టికి తీసుకువెళతామని, అలాగే ప్రధాని మోదీ ద ృష్టికి తీసుకువెళ్లి పర్యాటకరంగ అభివ ృద్ధికి క ృషి చేస్తామనారు. త్వరలో విశాఖలో ట్రావెల్ అసోసియేషన్ ఆధ్వరంలో జరగనున్న క్యాంపునకు ముఖ్యమంత్రిని ఆహ్వానించేందుకు తాను మాట్లాడతానని హామీ ఇచ్చారు. భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో తీర ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని ఏవిధంగా అభివ ృద్ధి చెందాయో, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నాయో వివరించి ఆ దిశగా విశాఖపట్నం టూరిజాన్ని అభివ ృద్ధి చేస్తానని తెలియజేశారు .

పర్యాటక రంగం మీద తనకు పూర్తిగా అవగాహన ఉందని విశాఖ అభివ ృద్ధిలో పర్యాటకరంగం కూడ ఒక భాగమని ఇదే విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చర్చించామనారు. ప్రజా సమస్యల పరిష్కారానికి యంపిగా తనను ఫోన్లో గాని, నేరుగా కానీ కలువవచ్చునని అవసరమైతే తానే ప్రజల వద్దకు వస్తానని అన్నారు. తాను కిందస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగానని అభివ ృద్ధిలో తాను ముందుకు సాగుతానని తెలిపారు అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు ఆయన్ను సత్కరించారు.

ఈ సమావేశంలో టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ కార్యదర్శి కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లో మునిగి బావా మరదళ్ల మృతి

జనగామ : రిజర్వాయర్ వద్ద సరదాగా గడుపుతామని వెళ్లి ఓ వ్యక్తి, అతడి ఇద్దరు మరదళ్లు విగత జీవులుగా మారారు. రిజర్వాయర్ నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. జనగామ జిల్లాలో ఈ విషాదం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న వ్యక్తి భార్య ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా మిగిలింది. తన కళ్ల ముందే రిజర్వాయర్ నీటిలో గల్లంతై భర్త, ఇద్దరు చెల్లెళ్లు విగత జీవులుగా తేలడంతో ఆమె గుండెలవిసేలా రోదిస్తోంది. జనగామ జిల్లాలోని నర్మెట మండలం బొమ్మకూరు రిజర్వాయర్ వద్ద శనివారం (జూన్ 1) మధ్యాహ్నం ఈ విషాదం చోటు చేసుకుంది.

మృతి చెందిన వారిని సుమలత (18), సంగీత (19), అవినాశ్ (32)గా పోలీసులు గుర్తించారు. రఘునాథ్‌పల్లి మండలం మేకలగుట్ట గ్రామ పరిధిలోని బండతండగా చెందిన అవినాశ్ తన భార్య భార్గవి, ఇద్దరు మరదళ్లు సుమలత, సంగీతతో కలిసి సరదాగా బొమ్మకూరు రిజర్వాయర్ వద్దకు వెళ్లారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త కొండబాబు ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ ఘన విజయం



కార్డిఫ్: ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. ఓపెనర్లు మార్టిన్ గప్టిల్(73; 51 బంతుల్లో 8ఇ4, 2ఇ6), కొలిన్ మన్రో( 58; 47 బంతుల్లో 6ఇ4, 1ఇ6) అర్ధశతకాలతో చెలరేగడంతో 16.1 ఓవర్లలోనే సునాయాసంగా గెలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 29.2 ఓవర్లలో 136 పరుగులకే ఆలౌటైంది. ఆది నుంచి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఆ జట్టు ఏ దశలోనూ భారీ స్కోర్ చేసేందుకు ప్రయత్నించలేదు. కెప్టెన్ దిముత్ కరుణరత్నే(52; 84 బంతుల్లో 4ఇ4) ఒక్కడే అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. అతడికి కుశాల్ పెరీరా(29; 24 బంతుల్లో 4ఇ4), తిసారా పెరీరా(27, 23 బంతుల్లో 2ఇ6) సహకారం అందించడంతో కనీసం మూడెంకల స్కోర్ సాధించింది. మిగతా బ్యాట్స్‌మెన్‌లో ఎవరూ రెండంకెల పరుగులు చెయ్యలేదు.

తొలి ఓవర్‌లోనే ఓపెనర్ లాహిరు తిరమానె(4) హెన్రీ బౌలింగ్‌తో ఎల్బీగా వెనుతిరగడంతో కెప్టెన్ కరుణరత్నే, కుశాల్ పెరీరా ఆదుకునే ప్రయత్నం చేశారు. ప్రమాదకరంగా మారుతున్నఈ జోడిని మరోసారి హెన్రీ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ వచ్చినట్టు పెవిలియన్ బాటపట్టగా ఎనిమిదో ఆటగాడిగా వచ్చిన తిసారా పెరీరా రెండు సిక్సులతో అలరించాడు. దీంతో శ్రీలంక 136 పరుగులకే పరిమితమైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని పూర్తిచేసింది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ, లాకీ ఫెర్గుసన్ మూడేసి వికెట్లతో చెలరేగగా, ట్రెంట్‌బౌల్ట్, గ్రాండ్‌హోమ్, జేమ్స్ నీషమ్, మిచెల్ శాంట్నర్ తలో వికెట్ తీశారు.

## పెందుర్తి శాసనసభ్యునికి వ్యవసాయ, విస్తరణ అధికారుల శుభాకాంక్షలు



పరవాడ: పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు శనివారం పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు అదిప్ రాజును కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మూడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ వివరములు, ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతాంగానికి అవసరమయ్యే విత్తనములు, ఎరువుల పరిస్థితిని శాసనసభ్యునికి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో పరవాడ వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ ,సబ్బవరం ఏవో శ్రీదేవి ,పెందుర్తి ఏవో టి .దుర్గాప్రసాద్ ,విస్తరణ అధికారులు వరలక్ష్మి, బాలరాజు, సంజీవ రావు, కృష్ణవేణి, అనకాపల్లి సాయిల్ కన్జర్వేషన్ సహాయ సంచాలకులు జాహ్నవి తదితర్లు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై నిర్లక్ష్యం వద్దు

దిల్లీ: కేంద్ర పథకాల్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి దేబశ్రీ చౌదరి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కోరారు. భాజపా, తృణమూల్ కాంగ్రెస్ మధ్య తీవ్ర వైరం కొనసాగుతున్న నేపథ్యంలో దేబశ్రీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ కేంద్ర పథకాలకు అడ్డంకులు సృష్టించినట్లయితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాల్సిన అసవరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేను పనిచేయాలనుకుంటున్నాను. దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న తీరుగానే బెంగాల్‌లోనూ కేంద్ర పథకాలు కొనసాగాలని కోరకుంటున్నాను. ఒక వేళ కేంద్ర పథకాల అమలులో అడ్డంకులు సృష్టించినట్లయితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది అని దేబశ్రీ వ్యాఖ్యానించారు.

తాజా ఎన్నికల్లో రాయ్‌గంజ్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన దేబశ్రీ చౌదరి.. మోదీ మంత్రి వర్గంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కొత్త ప్రభుత్వం మహిళా సాధికారతను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనూ స్త్రీల కోసం అనేక కార్యక్రమలు చేపట్టారన్నారు. మహిళా అభివృద్ధి కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను రానున్న ఐదేళ్లలో కచ్చితంగా చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అనేక సవాళు ఎదురయ్యే అవకాశం ఉందని.. అయినప్పటికీ వాటన్నింటినీ సమర్థంగా ఎదుర్కొనే శక్తి తమకు ఉందని వ్యాఖ్యానించారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com